Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 170 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 11 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## బాబ్రీ పునర్నిర్మాణం అసాధ్యం : యోగి ఆదిత్యనాథ్




**బారాబంకి:** అయోధ్యలో బాబ్రీ మసీదు పునర్నిర్మాణం అసాధ్యమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. బారాబంకిలోని శ్రీరామ్ జానకి ఆలయంలో మంగళవారం నాడు జరిగిన 10వ శ్రీ హనుమాన్ విరాట్ మహాయజ్ఞం, శ్రీ రామార్చా పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు అవకాశవాదులు ఉంటారని, వారికి కష్టాలు వచ్చినప్పుడే రాముడు గుర్తుకు వస్తాడని, ఇతర సమయాల్లో తలవను కూడా తలవరని అన్నారు. అందువల్లే రాముడు కూడా వాళ్లను మరిచిపోతాడని చెప్పారు. 'రాముని భక్తులపై బుల్లెట్లు కురిపించి, రాముడి సేవకు అవాంతరాలు కల్పించే రామద్రోహులకు ఇక్కడ చోటు లేదు. బాబ్రీ మసీదును పునర్నిర్మిస్తామని కలలు కంటున్న వారికి ఒకటే చెప్పదలచుకున్నారు. అలాంటి తీర్పుదినం (ఖయామత్) ఎప్పటికీ రాదు' అని స్పష్టం చేశారు. 'ఖయామత్ రోజు ఒకటి వస్తుందంటూ ఎదురు చూపులు చూస్తూ జీవితం గడిపేయవద్దు. హిందూస్థాన్‌లో కలిసి జీవించడం నేర్చుకోవాలి. ఈ ధరిత్రి చట్టాలను గౌరవించాలి. మీరు చట్టాన్ని గౌరవించి, ఆ ప్రకారం నడుచుకుంటే లబ్ధి పొందుతారు. లేదంటే మార్గం చాలా స్పష్టంగా ఉంది. చట్టాన్ని ధిక్కరించి ముందుకు వెళ్లే వాళ్లు నరకానికే వెళ్తారు. చట్టాన్ని ధిక్కరించగలమని ఎవరైనా అనుకున్నా, స్వర్గానికి వెళ్తామని అనుకున్నా వారి కలలు ఎప్పటికీ కల్లలుగానే మిగిలిపోతాయి' అని యోగి పేర్కొన్నారు.

## డిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం చంద్రబాబు భేటీ



**ఢిల్లీ:** ఇవాళ ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. PM-PRANAM పథకం కింద ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులు విడుదల చేయాలని చంద్రబాబు కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.216 కోట్లు ఇవ్వాలని చంద్రబాబు విన్నవించారు.

**వీటికి.. చేయూతనివ్వండి : సీఎం చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్ల మేర సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని, అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం.. కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.

**అన్నింటికీ అండగా ఉంటాం: కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా 10 శాతం ఉందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో జీడిపప్పు, కాఫీ, కోకో, కొబ్బరి ఎక్కువగా పండుతోందని, రైతులకు మద్దతు ధర దక్కేలా చూస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఏపీ పాత్ర కీలకమన్నారు. ఏపీ వ్యవసాయాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందుకోసం కేంద్రం ప్రత్యేక బృందాన్ని నియమించిందని చెప్పారు. కేంద్ర పథకాలు, సాంకేతికత విషయంలో ఏపీకి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మత్స్యరంగం, పశుపోషణ అభివృద్ధికి సాయం చేస్తున్నట్టు చెప్పారు. సేంద్రియ సాగు, పామాయిల్ ఉత్పత్తిలో ఏపీ బాగా పనిచేస్తోందన్నారు. సేంద్రియ సాగు విస్తరణకు అన్ని విధాలుగా సాయం చేస్తామని కేంద్ర మంత్రి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హామీ ఇచ్చారు. అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన సమావేశ వివరాల్ని సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్'ఖాతాలో ఫొటోలతో సహా వెల్లడించారు.

## మహాశివరాత్రికి 618 బస్సుల ఏర్పాటు

### - వాటిల్లోనూ మహిళలకు ఉచితం : జిల్లా ప్రజా రవాణా అధికారి అజిత కుమారి



**నరసరావుపేట (అమరావతి), (రాజధాని వార్తలు):** మహాశివరాత్రి సందర్భంగా పల్నాడు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి కోటప్పకొండకు వచ్చే భక్తుల సౌక ర్యార్థం 618 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని డీపీటీవో టీ అజిత కుమారి తెలిపారు. సోమవారం నరసరావుపేటలోని జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక బస్సుల్లోనూ స్త్రీ శక్తి పథకం అమలవుతుందని వివరించారు. కోటప్ప కొండ దిగువ నుంచి పైకి భక్తులను చేరవేసేందుకు 95 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. దీంతో పాటు నరసరావుపేట బస్టాండ్ నుంచి 213, చిలకలూరిపేట నుంచి 121, వినుకొండ నుంచి 50, అద్దంకి నుంచి 39, చీరాల నుంచి 50, ఒంగోలు నుంచి 50 బస్సులను సంస్థ ఏర్పాటు చేసింద న్నారు. అలాగే నరసరావుపేట డిపో పరిధిలో 1800 మంది, చిలకలూరిపేట డిపో పరిధిలో 750 మంది ఉద్యోగులు పనిచేస్తార న్నారు. కోటప్ప కొండ, చిలకలూరిపేట, నరసరావుపేటలలో మొత్తం ఆరు ప్రత్యేక బస్‌స్టేషన్లు నిర్వహిస్తున్నామన్నారు. కోటప్పకొండ ఎగువకు, దిగువకు రాకపోకలు సాగించే బస్సులోనూ మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ ఏడాది కోటప్పకొండ నుంచి నరసరావుపేటకు తిరుగు ప్రయాణంలో బస్‌స్టేషన్‌ను పెట్లూరి వారిపాలెం రోడ్డు మార్గంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా నరసరావుపేట నుంచి కొండ వరకు రూ. 30లు, కొండ దిగువ నుంచి పైకి రూ. 25లు ఛార్జీలు వసూలు చేస్తామని చెప్పారు.

## నియోజకవర్గానికి ఫస్ట్ ర్యాంక్.. సుజనా చౌదరి రియాక్షన్



**విజయవాడ, (రాజధాని వార్తలు):** తన నియోజకవర్గంలో 'నో దందా, నో చందా' అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి చెప్పారు. తన నియోజకవర్గానికి ఫస్ట్ ర్యాంక్ రావడం ఆనందంగా ఉందన్నారు. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయవాడ పశ్చిమ నియోజక వర్గానికి ఫస్ట్ ర్యాంక్ రావడంపై ఎమ్మెల్యే సుజనా చౌదరి మంగళవారం స్పందించారు. ఈ నియోజకవర్గానికి తాను చేసింది తక్కువే అని.. చేయాల్సింది ఎక్కువే ఉందని తెలిపారు. నియోజకవర్గంలో చందా.. దందా లేకుండా దాదాపుగా నియంత్రించామని విశ్వాసం వ్యక్తం చేశారు. ర్యాంకింగ్ అనేది ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలయ్యాయనే దాని మీద ఇచ్చారని ఎమ్మెల్యే సుజనా చౌదరి వివరించారు. ఎమ్మెల్యేగా తనకు కూడా ఫస్ట్ టైమ్ అని.. అలాగే నియోజకవర్గ ప్రజలంతా తనకు సహకరించారని సంతోషం వ్యక్తం చేశారు. కూటమిలోని మూడు పార్టీల వారు కలిసి పని చేశారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. తొలిసారిగా ఈ నియోజకవర్గంలో పర్యటించానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి గుర్తు చేశారు. ఆ తర్వాత నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూనే ఉన్నానని వివరించారు. ఈ నియోజకవర్గంలో తాను చేసింది 25 శాతం లేదా 30 శాతం మాత్రమేనని.. ఇంకా చేయాల్సింది 75 శాతం మిగిలి ఉందన్నారు. ఆ దిశగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా అన్నీ మనమే చేయలేమని.. డెలిగేట్ ద్వారా పని చేయించగలమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేయడానికి ఎంత వీలు అయితే అంత చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఉన్న పథకాలు తీసుకొని.. ఇంకా చాలా వరకు మెరుగు పరిచామని వివరించారు. స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెంచాలనే దిశగా ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా తన ఫోకస్ ప్రివెంటివ్ సిక్నెస్ మీదనేనని చెప్పారు. ఆ తర్వాత ప్రెగ్నెంట్ ఉమెన్.. పని మానేసి హాస్పిటల్స్ వెళ్లకుండా మెటర్నిటీ సెంటర్స్ పెడితే ఇంకా ఈజీగా ఉంటుందని చెప్పారు. దీంతో పాటు పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కోసం.. ఎన్జీవోస్‌తో మాట్లాడి ఐవోటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటివి ప్రవేశపెడతామన్నారు. ఆ తర్వాత మొబైల్ హెల్త్ వ్యాన్స్ పెట్టామని తెలిపారు. వీలైనంత వరకు తాను సుజనా ఫౌండేషన్ వారితో మాట్లాడానన్నారు. అందుకు డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, భాగ్యనగర్ గ్యాస్ తదితర సంస్థలు సహకరించాయన్నారు. మిగిలిన ఫార్మా కంపెనీలతో కూడా తాను కాంటాక్ట్ చేస్తూ ఉన్నానని చెప్పారు. ప్రజల సమస్యలపై అందుబాటులో ఉండటం కోసం 'సుజనా మిత్ర' పేరుతో ప్రతి డివిజన్‌లో ఒక కార్యాలయం ఏర్పాటు చేసి.. సిబ్బందిని నియమించామని వివరించారు. నేతలంతా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పని చేస్తున్నారని చెప్పారు. ఈ పశ్చిమ నియోజకవర్గం మినీ ఇండియా అని అభివర్ణించారు. అందరూ కలిసికట్టుగా సహకరిస్తున్నారని పేర్కొన్నారు. అందువల్లే ఇదంతా చేయగలిగామన్నారు. భవిష్యత్తులో మరింత ఆదర్శంగా ఉండేలా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పష్టం చేశారు.

## అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం చంద్రబాబు థ్యాంక్స్



**న్యూఢిల్లీ/ అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఢిల్లీ పర్యటన మంగళవారం బిజీ బిజీగా సాగుతోంది. కేంద్ర మంత్రులతో ఆయన వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు రైల్వే ప్రాజెక్ట్‌లతో కూడిన వినతి పత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసి, కొత్త రైలు మార్గాలలో సర్వీసులను నడపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇటీవల బడ్జెట్‌లో ప్రకటించిన హైదరాబాద్ - బెంగళూరు, హైదరాబాద్ - చెన్నై, చెన్నై - బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్ల గురించి ఈ భేటీలో ప్రస్తావించారు చంద్రబాబు. అలాగే ఏపీ మీదుగా వెళ్లే మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడం పట్ల కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇక బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్.. తిరుపతిని అనుసంధానం చేసేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరారు సీఎం. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలని మంత్రిని కోరారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినల్లు ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు. దేశంలో ఉత్తర - దక్షిణ ప్రాంతాలను కలిపేలా ఇటార్సీ - విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలని అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్ - చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలని కోరారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలను అనుసంధానించేలా వివిధ కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని మంత్రిని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా.. విశాఖ - విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ - కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి - చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ - శ్రీశైలం - మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైల పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి మీదుగా విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలన్నారు. ఇక వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీల నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని అశ్వినీ వైష్ణవ్ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు.

## అమరావతిలో 41 కంపెనీలు

### - రూ.48,711 కోట్ల పెట్టుబడులు - 41,625 మందికి ఉద్యోగ అవకాశాలు - ఎంఓయూలు.. ఎస్ఐపీబీ ఆమోదం పూర్తి - రాజధానిలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం! - 4,500 ఎకరాల్లో రూ.4,700 కోట్లతో నిర్మాణం - మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో నివేదిక

**మంగళగిరి (గుంటూరు), (రాజధాని వార్తలు):** రాజధాని అమరావతిలో పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. సోమవారం జరిగిన మంత్రులు- కార్యదర్శుల మూడో సమావేశంలో దీనిని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా విడుదల చేసిన నివేదికలో రాజధాని అమరావతిలో పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పన అంశాలపై ప్రభుత్వ కృషిని వివరించారు. అమరావతిలో 41 కంపెనీలు రాబోతున్నాయని ప్రభుత్వం తెలిపింది. ఆయా కంపెనీలు రూ. 48,711 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నాయి. 41,625 మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయని నివేదిక చెబుతోంది. ఇప్పటికే మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండిగ్స్ (ఎంఓయూ)లు పూర్తయిపోయాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర పరిశ్రమల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోద ముద్ర కూడా వేసిందని నివేదిక పేర్కొంది.

**రూ.4,700 కోట్లతో విమానాశ్రయం**

రాజధాని అమరావతిలో రూ.4,700 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించడానికి కృషి చేస్తున్నట్లు నివేదిక పేర్కొంది. 4,500 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి భూ సమీకరణ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. కాగా అమరావతిలో ఇప్పటి వరకూ 9 జాబ్ మేళాలు నిర్వహించారు. తాడికొండ నియోజకవర్గంలో 7 జాబ్‌మేళాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా మొత్తం 9 జాబ్ మేళాలు నిర్వహించారు. వీటిలో 580 కంపెనీలు పాల్గొన్నాయి. వీటి ద్వారా 5,984 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చినట్లు నివేదిక తెలుపుతోంది.

## విశాఖలో మెట్రో నిర్మాణానికి కేంద్రం ఆమోదం

**న్యూఢిల్లీ :** విశాఖ నగరంలో మెట్రో నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ స్వయంగా తెలియజేశారు. మంగళవారం ఆయనతో చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. వైజాగ్, విజయవాడలలో మెట్రో నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను గతంలోనే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం.. తొలుత వైజాగ్‌లో మెట్రో నిర్మాణానికి అనుమ తులు మంజూరు చేసింది. మరోవైపు సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. కేంద్ర మంత్రులతో ఆయన వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలతో వేర్వేరు భేటీలలో పాల్గొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై వారితో కూలంకుషంగా చర్చించినట్టు సమాచారం. అలాగే పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించిన పురోగతిని కేంద్రానికి సీఎం చంద్రబాబు సోదాహరణంగా వివరించారు. కేంద్ర మంత్రులతో భేటీల నిమిత్తం.. సీఎం చంద్రబాబు సోమవారం సాయంత్రం గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లిన సంగతి తెలిసిందే.

# ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి స్మాల్ పత్రికల సమస్యలు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో స్మాల్ పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆంధ్రప్రదేశ్ ఆర్ ఆర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ దృష్టికి పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తీసుకొని వెళ్లారు. ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చిన ఆయనను విశాఖపట్నంలోని పోర్టు గెస్ట్ హౌస్ లో సోమవారం సాయంత్రం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రెస్ అక్రిడేషన్ల జీవో నెం.84ను సవరించి నాన్ ఎంప్యానల్డ్ స్మాల్ దినపత్రికలకు, 10 వేలలోపు సర్కులేషన్ కలిగిన ఎంప్యానల్డ్ స్మాల్ దినపత్రికలకు అక్రిడిటేషన్ల పెంచాల్సి ఉందని ఆయనకు తెలిపారు. స్మాల్ పత్రికలకు 2018వ సం. నుండి ప్రకటనల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఎంప్యానల్డ్ స్మాల్ దినపత్రికలకు ప్రకటనల రేటు కార్డు పెంపు లేదా స్లాబ్ రేటు పెంపు, గత ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న నూతన ఎంప్యానెల్మెంట్ ఫైళ్లు పరిష్కారం, దిన, వార, పక్ష, మాస పత్రికలకు ప్రకటనల రూపంలో సహకారం జరగాల్సి ఉందని ఆయనకు తెలిపారు. వీటి పరిష్కారం కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు. ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను కలిసినవారిలో ఆంధ్రప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రామ చంద్రరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.చంద్రమోహన్, లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధి బి.నారాయణరావు, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

# కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ



**న్యూఢిల్లీ:** స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను కేంద్ర మంత్రికి వివరించిన సీఎం చంద్రబాబు. వేస్ట్ మేనేజ్మెంట్, జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్ గా ఏపీని తీర్చిదిద్దేందుకు తీసుకున్న చర్యలను ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లిన ముఖ్యమంత్రి. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0" కింద రూ. 276 కోట్ల ఖర్చుతో జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్‌కు కార్యాచరణ రూపొందించినట్టు చెప్పిన సీఎం చంద్రబాబు. స్వచ్ఛ భారత్ మిషన్-2.0లో భాగంగా కేంద్ర వాటా కింద రూ. 105 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌ను కోరిన ముఖ్యమంత్రి.

# కరపలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం

## - గర్భిణీలకు పోషకాహార పదార్థాలు పంపిణీ





**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రం కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు ఆధ్వర్యంలో రాఘవ హాస్పిటల్స్ గర్భిణీ స్త్రీలకు డ్రై ఫ్రూట్స్, పోషకాహార పదార్థాలు సమకూర్చారు. డీఎంహెచ్ఓ ఆఫీసర్, గైనకాలజిస్టు డాక్టర్ కృష్ణవేణి గర్భిణీలకు ఆరోగ్య సూచనలు ఇచ్చారు. తగిన పోషకాహారం, డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం ద్వారా తల్లీగర్భం, శిశువు ఆరోగ్యానికి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, గర్భిణీ సమయంలో సరైన ఆహారం, సూచనలు, వైద్యుల సలహాలు అనుసరించాలని డాక్టర్‌లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కరప పీహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.ఏంజెలిన్, డిపిహెచ్ఎన్, పీఎంఎస్ఎంఏ నరేష్, హెచ్ఎస్ రాజగోపాలరావు, పీహెచ్ఎం సత్యనారాయణ, పీఎంపి డాక్టర్ శ్రీనివాస్, రాఘవ హాస్పిటల్ పిఆర్ఓ నగేష్, మంచాల శ్రీనివాస్, జెల్లా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రకోట రైల్వే గేట్‌మెన్ హత్య కేసులో ఇద్దరి అరెస్ట్ : డీఎస్పీ శ్రీధర్ వెల్లడి



**కావలి, (రాజధాని వార్తలు):** కుటుంబ కలహాల నేపథ్యంలో రుద్రకోటలో రైల్వే గేట్‌మెన్‌గా పనిచేస్తున్న ఆర్.నాగరాజును పథకం ప్రకారం హత్య చేసినట్లు కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మృతుడు ఆరే నాగరాజు తన మేనత్త కూతురు మాధవిని వివాహం చేసుకుని, వారికి ముగ్గురు కుమారులు ఉన్నారని తెలిపారు. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా మాధవి దాదాపు పది సంవత్సరాల క్రితం తన ముగ్గురు కుమారులను తీసుకుని చిన్నగంజాం వద్ద తన తల్లి ఇంటికి వెళ్లిందన్నారు. నాగరాజు ఒంటరిగా ఉండి, భార్య పిల్లలకు సరైన ఆర్థిక సహాయం చేయకుండా, తన వ్యక్తిగత ఖర్చులకే డబ్బులు వినియోగించేవాడని చెప్పారు. ఇదిలా ఉండగా, మాధవి కుట్టు మిషన్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోందన్నారు. పెద్ద కుమారుడి వివాహం మరియు ఇతర అవసరాల కోసం ఇల్లు అమ్మాలని భావిం చినప్పటికీ, ఆ ఇంట్లో నాగరాజు నివసిస్తూ ఉండటంతో అమ్మకం సాధ్యపడలేదని తెలిపారు. ఆ ఇల్లు మాధవి తల్లి ఆస్తి కావడంతో అప్పులు తీర్చేందుకు అమ్మాలని ప్రయత్నించగా నాగరాజు అడ్డుపడటంతో హత్య చేయాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. ఆదివారం సాయంత్రం మద్యం మత్తులో నిద్రిస్తున్న నాగరాజుపై పచ్చడి రోలు, నెయిల్ కట్టర్‌లతో దాడి చేసి హత్య చేసినట్లు వెల్లడించారు. అనం తరం తల్లి, కుమారుడు అక్కడి నుంచి పరారయ్యారు. కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి సీఐ రాజేశ్వరరావు, ఎస్సై తిరుమలరెడ్డి సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. పోలీసుల విచారణకు భయపడి తల్లి, కుమారుడు ముసునూరు వీఆర్వో ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారని, విచారణలో నేరాన్ని అంగీకరించడంతో కేసు పూర్తిగా వెలుగులోకి వచ్చినట్లు డీఎస్పీ శ్రీధర్ తెలిపారు.

# వివాహితపై అత్యాచార యత్నం.. బయటకుచెబితే చంపుతానంటూ బెదిరింపులు

**ఎన్టీఆర్ జిల్లా, (రాజధాని వార్తలు):** ఎన్టీఆర్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. తిరువూరు రూరల్ మండలంలోని ఎరుకోపాడు గ్రామంలో ఓ వివాహితపై అదే గ్రామానికి చెందిన సురగం శ్రీనివాసరావు అనే వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయం బయటకు చెబితే.. తనతో సహా భర్త, పిల్లలను చంపేస్తానని నిందితుడు బెదిరించాడని బాధితురాలు వాపోయారు. ఈ ఘటనపై.. భర్త ఎరువ బ్రహ్మం, గ్రామపెద్దల సహకారంతో గత బుధవారం తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారామె. అయితే.. ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు తమకు సరైన న్యాయం జరగలేదని బాధితురాలు ఆవేదన చెందారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు తగిన న్యాయం చేయాలని భర్త డిమాండ్ చేశారు. తిరువూరు పోలీసులు చిన్నపాటి సెక్షన్లు మాత్రమే పెట్టి.. కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిపి, నిందితుడిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బాధితులు డిమాండ్ చేశారు.





**కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సిఎం సమావేశం అయ్యారు. కేంద్ర మంత్రులతో జరిగిన భేటీలో రాష్ట్ర ప్రాజెక్టులు, కేంద్ర నిధులు వంటి అంశాలపై సీఎం చర్చించారు.**

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - సి.ఐ.టి.యు ఆటో యూనియన్ నాయకులు పిలుపు


**గూడూరు, (రాజధాని వార్తలు):** కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే నిలిపి వేయాలని, 15 సంవత్సరాలు దాటిన ప్రతి వాహనానికి ఫిట్నెస్ చలానా ధరలు తగ్గించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, వివి ఈనెల 12వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సమ్మె వాల్ పోస్టర్లు ఆదిశంకర సి.ఐ.టి.యు ఆటో స్టాండ్ వద్ద సోమవారం రోజు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వి.రమణయ్య ఆటో స్టాండ్ కమిటీ సభ్యులు బి.రమేష్, టి.గోపి,ఎం. లక్ష్మయ్య, ఎం.సుధీర్ రెడ్డి, కృష్ణ, బి.రవి, కె.రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో 'ఎస్‌పిఎస్ఎస్ ఎసెన్షియల్స్' శిక్షణా కార్యక్రమం ప్రారంభం

## - పరిశోధనలో డేటా విశ్లేషణ కీలకమని వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఉద్ఘాటన

## - పిఎం-యుఎస్‌హెచ్‌ఎ నిధులతో పర్యాటక నిర్వహణ, గణాంక విభాగాల ఆధ్వర్యంలో వారం రోజుల వర్క్‌షాప్







**(నెల్లూరు/విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం), (రాజధాని వార్తలు):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో డేటా ఆధారిత నిర్ణయాలు అత్యంత కీలకమని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తును పొందగలరని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాలయంలోని పర్యాటక నిర్వహణ మరియు గణాంక విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ PM-USHA పథకం నిధుల సహకారంతో ఏర్పాటు చేసిన "SPSS ESSENTIALS: గణాంక విశ్లేషణపై వారం పాటు ప్రాయోగిక శిక్షణా కార్యక్రమం" ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డేటా విశ్లేషణతోనే కచ్చితమైన ఫలితాలు:

ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ..పరిశోధన, పర్యాటక నిర్వహణ, వ్యాపార పరిపాలన, సామాజిక శాస్త్రాలు వంటి అనేక రంగాల్లో ఎస్పీఎస్ఎస్ వినియోగం విస్తృతంగా పెరుగుతోందని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ పరిశోధన నాణ్యతను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఇటువంటి ప్రాయోగిక శిక్షణ ఉపాధి అవకాశాలను పెంచడంలో దోహదపడుతుందని పేర్కొన్నారు.

**పరిశోధనలో నాణ్యత ముఖ్యం:**

ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న ఎన్ఐటీ వరంగల్, డిపార్టుమెంటు ఆఫ్ మాథెమాటిక్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అచింత్య రాయ్ మాట్లాడుతూ, డేటాను సమర్థవంతంగా విశ్లేషించడానికి SPSS అత్యంత ఉపయోగకరమైన సాధనమని అన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో డేటా ఎంట్రీ, విశ్లేషణ, ఫలితాల వివరణ వంటి అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పిస్తామని తెలిపారు.

**నైపుణ్యాభివృద్ధే లక్ష్యం:**

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ, విద్యార్థుల్లో పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు, వారిని అకడమిక్ మరియు వృత్తిపరమైన రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. PM-USHA పథకం ద్వారా విశ్వవిద్యాలయం ఇటువంటి నాణ్యమైన శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందని తెలిపారు.

**పరిశోధన సంస్కృతికి పెద్దపీట :**

PM-USHA కోఆర్డినేటర్ ఆచార్య జి.విజయనంద్ కుమార్ బాబు మాట్లాడుతూ, ఉన్నత విద్యా సంస్థల్లో నాణ్యమైన అకడమిక్ వాతావరణాన్ని, పరిశోధన సంస్కృతిని బలోపేతం చేయడమే కేంద్ర ప్రభుత్వ PM-USHA పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎస్‌పిఎస్ఎస్ వంటి ఆధునిక గణాంక సాధనాలపై అవగాహన విద్యార్థుల పరిశోధనా సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, వి ఎస్ యు కళాశాల కావలి ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ శ్రీనివాసరావు, ఆచార్య కె వి ఎస్ ఎన్ జవహార్ బాబు, ఆచార్య సుజా ఎస్ నాయర్, ఆచార్య టి వీరరెడ్డి, డాక్టర్ కోట నీల మణి కంఠ, పీఎం ఉష యాక్టివిటీ కోఆర్డినేటర్, కో కోఆర్డినేటర్స్ డా. యం.త్యాగరాజు, యం విక్రం కుమార్, డా.ఆర్ వి ఎస్ ఎస్.నాగభూషణరావు, డా.సిహెచ్.ప్రసన్న, పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతా : పూజితమ్మ






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అక్రమ కేసులలో నిందితులుగా చేర్చబడి నెల్లూరు జిల్లా సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారి సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని, మాజీ మంత్రివర్యులు విడుదల రజిని, శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి జిల్లా జైల్లో ములాకత్ అయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మ. పిన్నెల్లి రామ కృష్ణా రెడ్డి వెంకట రామిరెడ్డి జైల్లో ధైర్యంగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం వారిపై పెట్టిన తప్పుడు కేసుల వల్ల వాళ్ళు ఎక్కడా అధైర్య పడటం లేదు. కూటమి పాలనలో అవినీతి, అక్రమాలు, దాడులు తప్ప, అభివృద్ధి శూన్యం. కూటమి నాయకులను ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, అణచి వేయాలనే ధోరణితో వ్యవహరిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్రమ కేసులకు, మీ బెదిరింపులకు, భయపడే వాళ్ళం కాదు. జగనన్న నాకు ఇచ్చిన స్ఫూర్తితో ధైర్యంగా పోరాడుతా. ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు ఉన్నాయా..లేవా? కూటమి ప్రభుత్వంలో తప్పు చేసిన మీ నాయకులకు కేసులు, జైళ్లు వర్తించవా. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత, కూటమి పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటాం. కుటమి ప్రభుత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్షపూరితంగా ఎంత మందిపై కేసులు పెడతారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులను జైల్లో పెట్టడంతో వారి కుటుంబ సభ్యులతో పాటు, అక్కడ ప్రజలు బాధపడుతున్నారు. ప్రజల్లో ఉండే నాయకుడుని జైల్లో పెడితే ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసు, నా తండ్రిని జైల్లో పెట్టినప్పుడు నేను ఎంత వేదన అనుభవించానో అదే విధంగా మా కుటుంబ సభ్యులు లాంటి సర్వేపల్లి ప్రజలూ, ఆవేదన అనుభవించారు. కూటమి పాలకులు చేస్తున్న దుర్మార్గాలు, దౌర్జన్యాలు, దాడులు, ప్రశ్నించిన వారిపై పెడుతున్న అక్రమ కేసులను ప్రజలు గమనిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తే, కూటమి పాలనలో దోచుకోవడం, దాచుకోవడం, అవినీతిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపించడం తప్ప అభివృద్ధి ఊసే లేదు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల మీ కార్యకర్తలు కూడా సంతోషంగా లేరు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాం. కూటమి పాలకులు దుశ్చర్యలన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు, మీకు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే వస్తుంది. మనం అతి పవిత్రంగా భావించి, స్వీకరించే తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని కూటమి నాయకులు దుర్మార్గమైన ప్రచారం చేసి, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. కూటమి పాలకులు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇవ్వలేకపోతున్నారు అనే భావన ప్రజల్లో కలగకుండా,దారి మరల్చడానికి లడ్డు ప్రసాదంపై దుష్ప్రచారం చేశారు. లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలవలేదని ప్రజలకు తెలిసింది. రాష్ట్ర ప్రజలు కూటమి నాయకులను ఛీదరించుకుంటున్నారు. మా నాన్నను అక్రమ కేసులో జైలుకి పంపినప్పుడు ఏమాట చెప్పానో ఈరోజు అదే మాట చెబుతున్నా. నా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు పోరాడి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తా, కూటమి నాయకులు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా మేము భయపడం, మా పోరాటాలు కొనసాగిస్తాం.

# రాష్ట్రాభివృద్ధిపై సీఎం చంద్రబాబు ఫోకస్

## - జీఎస్డీపీ వృద్ధి నుంచి ఏఐ పాలన వరకు సమగ్ర సమీక్ష





**డక్కిలి, (రాజధాని వార్తలు):** రాష్ట్రాన్ని వేగవంతమైన అభివృద్ధి దిశగా నడిపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలకు శ్రీకారం చుట్టారు. అమరావతిలోని ఏపీ సచివాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డక్కిలి మండల తహసీల్దార్ ఎం శ్రీనివాసులు, ఎండివో రవీంద్రబాబు, ఎస్ఐ శివశంకర్ ఇతర శాఖల అధికారులు సోమవారం డక్కిలి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్కానింగ్ నుంచి వీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సారాంశం తహసీల్దార్ ఎం శ్రీనివాసులు మాటల్లో ...జీఎస్డీపీ పెంపుపై ప్రత్యేక దృష్టి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా జీఎస్డీపీ వృద్ధిరేటు పెంపుపై సీఎం లోతైన సమీక్ష చేపట్టారు. స్వర్ణాంధ్ర 2047 విజన్లో భాగంగా నిర్దేశించిన పది సూత్రాల అమలు పురోగతిని క్షేత్రస్థాయిలో అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆదాయార్జన శాఖల పనితీరుపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ... ప్రతి శాఖ స్పష్టమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలని ఆదేశించారు.

**కేంద్ర పథకాలపై ముందస్తు కార్యాచరణ**

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై ఇప్పటినుంచే కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారని తహసీల్దార్ ఎం శ్రీనివాసులు తెలిపారు. నిధుల వినియోగంలో పారదర్శకత, ఫలితాలపై ఆధారిత పాలన ఉండాలని స్పష్టం చేశారు.

**ఏఐతో పాలన... రియల్ టైమ్ గవర్నెన్స్**

రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ వంటి ఆధునిక సాంకేతిక వేదికల వినియోగంపై సమావేశంలో విస్తృత చర్చ జరిగిందని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. పాలనలో ఏఐ టూల్స్‌ను సమర్థంగా ఉపయోగిస్తే ప్రజాసేవ మరింత వేగవంతమవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.


**ఉపాధి, వ్యాపార వాతావరణం మెరుగుదల**

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలుపై సీఎం సమీక్షించారని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా విధానాలు రూపొందించాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలపాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారని ఆయన తెలియజేశారు.

**శాంతిభద్రతలపై అప్రమత్తత**

రాష్ట్రంలో శాంతిభద్రతలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై కూడా సీఎం సమీక్షిస్తూ... ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సమావేశానికి మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎండివో, ఎస్కలేటర్లుతోపాటు ఇతర శాఖల సిబ్బంది వర్చువల్‌గా హాజరయ్యారు. రాష్ట్ర విధానాలను క్షేత్రస్థాయికి సమర్థంగా తీసుకెళ్లడమే ఈ సమావేశం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రాన్ని 2047 నాటికి అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలన్న సీఎం చంద్రబాబు సంకల్పానికి ఈ సమీక్షా సమావేశం దిశానిర్దేశకంగా నిలిచింది.

# చర్చి భూముల అక్రమ విక్రయాలపై ఫిర్యాదు



**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట మండలంలోని జీవగ్రామ్ చర్చికి చెందిన 6 ఎకరాల భూమిని అక్రమంగా విక్రయించారంటూ బాధితులు రేణిగుంట మండల రెవెన్యూ అధికారిని ఆశ్రయించారు. ఈ సందర్భంగా నవీన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. భూమి వివరాలు గాజులమండ్యం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 76/1లో గల 6 ఎకరాల చర్చి భూమిని 2010లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయించారని, చర్చి ఆస్తులను విక్రయిం చకూడదనే నిబంధన ఉన్నప్పటికీ, నాటి ఇన్ఛార్జ్ ట్రెజరర్ మట్టం దేవప్రసాద్ తన స్వార్థం కోసం వర్షా విశ్వనాథ్ ప్రాపర్టీస్‌కు ఈ భూమిని కట్టబెట్టారని నవీన్ ఆరోపించారు. ఎటువంటి సబ్-డివిజన్ ప్రక్రియ పూర్తి కాకుండానే ఈ భూమి అమ్మకం జరగడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. దీనిపై 7 రకాల ఆధారాలను తహసీల్దార్‌కు అందజేశామని, పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఆర్డీవోకు నివేదిక సమర్పిస్తామని అధికారి హామీ ఇచ్చారని నవీన్ పేర్కొన్నారు. చర్చి ఆస్తులను కాపాడి తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భం గా కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యకుమార్, మారెళ్ళ నవీన్, సుమన్ స్వామి దాస్, జమ్మల కస్తూరిబాబు, అరుణ్ కుమార్, పాకం బాబు, కుసుమలత వనజమ్మ, సురేఖ, సుశీలమ్మ మంజుల వినోద్ కుమార్, ఏ చార్లీ, శుభాకర్, దయాకర్, హరింగ్టన్, నిఖిల్ సన్నీ, బ్లెస్సింగ్ టెన్, బిజిఎం స్టీవెన్సన్, ప్రేమ్, యశ్వంత్, బి రత్నయ్య, ప్రభుదాస్ కార్తీక్ సుకుమార్, ఎ.నవీన్, కలపాటి సురేష్, శ్యామ్, వినో బాబు, శ్రీకర్, పి సాల్మన్, బి సెల్వ, కోటేశ్వరరావు, నోవా, విజయ్ బాబు, రెవరెండ్ సతీష్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుండి స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు (2026) అందుకున్న చౌకచర్ల సుధీర్ నాయుడు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వ్యాపార రంగంలో మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలందించినందుకుగాను నెల్లూరు నగరంలోని శ్రీనివాస డిస్ట్రిబ్యూటర్ అధినేత, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ వఫ్ ఇండియా మీడియా ఉపబ్లిక్ రిలేషన్స్ స్టేట్ కమిటీ చైర్మన్ చౌక చెర్ల సుధీర్ నాయుడికి బెస్ట్ ఎంటర్ప్రెనుర్‌గా స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు దక్కింది. హైదరాబాదులోని ఎల్వీ ప్రసాద్ ఫిలిం ల్యాబ్‌లో ఆదివారం సాయంత్రం విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవి దేవి, విశ్రాంత సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రత్న హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార రంగం లో కేవలం లాభపెక్షే కాకుండా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ మరియు సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ అవార్డులు అందజేయడం సంతోషమన్నారు. సామాజిక సేవ చేసేవారిని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ సీఈవో సత్యవోలు రాంబాబు మాట్లాడుతూ అనేకమంది అవార్డు కోసం అప్లై చేసుకున్నప్పటికీ వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన సేవలు అందిస్తున్న వారిని స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డుకు ఎంపిక చేశామని తెలిపారు. అందులో భాగంగానే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మీడియా ఉపబ్లిక్ రిలేషన్స్ స్టేట్ వర్కింగ్ కమిటీ చైర్మన్ చౌక చెర్ల సుధీర్ నాయుడును ఎంపిక చేసామన్నారు. ఆయన చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరాజు క్యాన్సర్ ఫౌండేషన్ ఫౌండర్ డా.మాలిక్ సింగరాజు, డా.జి.సురేంద్రబాబు, స్థానిక ప్రముఖులు, 26 మంది అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌక చెర్ల సుధీర్ నాయుడు మాట్లాడుతూ ఈ అవార్డు సమాజం పట్ల తన బాధ్యత మరింత పెంచిందని నన్ను ఈ అవార్డుకి ఎంపిక చేసిన నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాల చీఫ్ కో ఆర్డినేటర్ మోపూరు భాస్కర్ నాయుడుకి ధన్యవాదములు తెలియజేశారు.

# కొడవలూరులో కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి






**కొవ్వూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండల కేంద్రంలో ఆన్‌లైన్ సేవల కేంద్రాన్ని ప్రారంభించడం శుభపరిణామన్నారు కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఎస్ వి కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవ అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఆన్లైన్ సేవా కేంద్రము ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తుం దన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా కుల, ఆదాయ ధ్రువీ కరణ పత్రాలు, ఆధార్ అప్‌డేట్స్, పాన్ కార్డ్, పెన్షన్ సేవలు మరియు ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించి సేవలు పొం దవచ్చు అన్నారు. సామాన్య ప్రజలు చిన్న చిన్న పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట అన్ని డిజిటల్ సేవలు పొందేలా కొడవలూరు మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేసిన నిర్వాహ కులను ఆమె అభినందించారు.

కొడవలూరు పరిసర ప్రాంత ప్రజలు ఆన్లైన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్ల నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ మందపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కొడవలూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ముదురుతున్న ఫెవికాల్ బంధం!

ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా మొదలవలేదేమిటా అని అనుకుంటున్నామో లేదో మొదలెట్టేశారు. రాయలసీమకు అన్యాయం జరుగుతోందనీ, సీమ ఎడారి అవుతోందనీ కొన్ని గొంతులు ఆనవాయితీ ప్రకారం నిందించడం మొదలెట్టాయి. ఆ కుటుంబం అధికారంలో ఉంటే సీమ పచ్చగా మారిపోతుంది. అధికారం పోగానే సీమ ఎడారి అయిపోతుంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కులాల కుంపట్లు రాజుకుంటున్నాయి. ఇది కూడా ఆ కుటుంబం అధికారంలో లేనప్పుడే. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించకపోతే సీమ ఏమైపోవాలి అంటూ వైసీపీ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం కర్నూలులో ఒక సభ నిర్వహించారు. ఎన్జీటీ ఆదేశాల వల్ల ఈ పథకం 2020లో జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడే ఆగిపోయింది. ఆ తర్వాత నాలుగేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ జగన్‌రెడ్డి దాని గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు అధికారం కోల్పోగానే ఆ పథకం గుర్తుకు వచ్చింది. ఇంకేముందీ, ఆ కుటుంబం కోసం పనిచేసే కొంత మంది రాయలసీమ మోతుబరులు స్వరాలు సవరించుకుంటున్నారు. సీమకు అన్యాయం చేస్తారా? అంటూ గొంతు విప్పే పనిలో ఉన్నారు. ఇక్కడ కీలకమైన మరో అంశం కూడా ఉంది. జగన్‌రెడ్డి కోసం రాయలసీమకు చెందిన మోతుబరులే కాకుండా తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ కూడా పనిచేస్తుంటుంది. రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడం ద్వారా కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోతున్నారని భారత రాష్ట్ర సమితి గతంలో విమర్శించింది. ఇప్పుడు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి కూడబలుక్కొని తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నిర్వహించిన పోరుబాట గురించి భారత రాష్ట్రసమితి పట్టించుకోలేదు. తెలంగాణకు ద్రోహం చేయాలనుకోవడం ఏమిటి? అని జగన్‌రెడ్డిని నిలదీయలేదు. తెలుగుదేశం పార్టీ లేదా మరో పార్టీ ఈ పని చేసి ఉంటే బీఆర్ఎస్ నాయకులు నోటికి పనిచెప్పేవారు. కేసీఆర్ పత్రికలో గుండెలు బాదుకొనేవారు. వైసీపీ నిర్వహించిన సభ గురించి కేసీఆర్ పత్రికలో ఒక్క వార్త కూడా రాయలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ఏ కార్యక్రమాన్ని చేపట్టినా తెలంగాణ ఎడిషన్‌లో కూడా ప్రముఖంగా ప్రచురించే జగన్‌రెడ్డి రోత మీడియాలో కూడా ఈ వార్త కనిపించలేదు. అంటే ఆంధ్రప్రదేశ్‌లో తాము చేసే రాజకీయాల వల్ల తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఇబ్బంది కలగకూడదు అని జగన్ అండ్ కో భావిస్తున్నారన్నమాట! అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టే కార్యక్రమాలను కేసీఆర్ సొంత మీడియా కప్పిపెడుతోంది. అంటే తెలంగాణ ప్రయోజనాల కన్నా జగన్‌రెడ్డి ప్రయోజనాలే కేసీఆర్ అండ్ కోకు ముఖ్యమని అర్థమవుతోంది. తమ రాజకీయ ప్రత్యర్థులు అధికారంలో ఉన్నప్పుడే అటు జగన్‌రెడ్డికి గానీ, ఇటు కేసీఆర్‌కు గానీ తమ ప్రాంత ప్రయోజనాలు గుర్తుకొస్తాయి. వారు అధికారంలో ఉంటే మాత్రం తమ ప్రాంత ప్రయోజనాలు పట్టవన్నమాట! రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం ఆందోళన మొదలెట్టిన జగన్‌రెడ్డిని కేసీఆర్ అండ్ కో పల్లెత్తు మాట అనకపోవడానికి కారణం ఏమిటి? చంద్రబాబును తిడుతున్నట్టుగా జగన్‌రెడ్డిని తెలంగాణ ద్రోహి అని ఒక్క రోజైనా విమర్శించారా? నిజానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల శ్రీశైలం జలాల్లో తెలంగాణకు నష్టం జరిగే అవకాశం ఉంది. చంద్రబాబు ప్రతిపాదిస్తున్న నల్లమలసాగర్ వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఏమీ ఉండదంటున్నారు. పోలవరం నుంచి సముద్రంలో కలిసే వరద జలాలను వినియోగించుకోవడానికే నల్లమలసాగర్‌ను చంద్రబాబు ప్రతిపాదించారు. అయినా గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోతారా అని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. సముద్రంలో కలిసే జలాలను వాడుకుంటే తప్పేమిటి? అని కేంద్ర జల సంఘం చైర్మన్ కూడా ప్రశ్నించడం గమనార్హం. నీళ్ల రాజకీయాలు తెలుగునాట ఎప్పటి నుంచో ఉన్నాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ కోసం తెలుగు గంగ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టగా, మిగులు జలాల ఆధారంగా కాకుండా నికర జలాల ఆధారంగానే ఆ పథకాన్ని చేపట్టాలని వైఎస్ రాజశేఖరరెడ్డి అప్పట్లో నానా యాగీ చేశారు. అప్పటి నుంచి ఆ కుటుంబానికి అధికారం దూరం కాగానే రాయలసీమతో పాటు కులాల కుంపట్లు గుర్తుకు వస్తాయి. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. దీనిపై ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న చంద్రబాబు గానీ, జగన్‌రెడ్డి గానీ అభ్యంతరం చెప్పలేదు. ఎందుకంటే, దుమ్ముగూడెం తర్వాత దిగువకు ప్రవహించే గోదావరి జలాల ఆధారంగానే పోలవరం నిర్మితమవుతోంది. ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి వచ్చే ఈ వరద జలాలను తెలంగాణ వినియోగించుకోలేదు. వినియోగించుకున్నా పోలవరం ప్రాజెక్టుకు ఇబ్బంది లేదు. ఎందుకంటే ప్రతి ఏటా కొన్ని లక్షల క్యూసెక్కుల నీరు గోదావరి దిగువన సముద్రంలో కలుస్తుంది. అయినా ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి అధికారం కోల్పోయినందున నీటి రాజకీయాలకు తెరలేపారు. తెలంగాణ ప్రజల దృష్టిలో చంద్రబాబును దోషిగా చిత్రీకరించాలని కేసీఆర్, రాయలసీమ ప్రజల దృష్టిలో చంద్రబాబును ద్రోహిగా చిత్రీకరించాలని జగన్‌రెడ్డి ఎత్తుగడలు సిద్ధం చేసుకొని పరస్పర సహకారంతో అమలు చేస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య వైరం ముదురుతుండగా.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జగన్‌రెడ్డి మధ్య మొదటి నుంచీ వైరం ఉంది. ఈ క్రమంలో తమ ప్రత్యర్థులను ఉమ్మడిగా ఎదుర్కోవాలని కేసీఆర్, జగన్‌రెడ్డి నిర్ణయించుకున్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణ కోసం గ్రీన్ సోల్జర్స్ కృషి అవసరం

**- ప్రతి విద్యార్థి గ్రీన్ సోల్జర్ కావాలి - అడవుల పరిరక్షణ మానవాళి బాధ్యత - ఏ జీవి అంతరించిన నష్టం మానవాళికే : జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం**






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవవైవిధ్య పరిరక్షణ కోసం గ్రీన్ సోల్జర్స్ కృషి అవసరం అని గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. విశాఖ పట్నం జిల్లా ఎంవిపి కాలనీలోని సమత డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ సరాబంది అధ్యక్షతన గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ జీవవైవిధ్య పరిరక్షణ కోసం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ హరిత సైనికులు (గ్రీన్ సోల్జర్స్) గా మారి అడవులు పరిరక్షణకు, సమస్త జీవుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. అడవుల పరిరక్షణ మానవాళి బాధ్యత అన్నారు. ఏ జీవి అంతరించిన నష్టం మానవాళికే అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి అని వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సరాబంది మాట్లాడుతూ పర్యావరణ, జీవావరణ పరిరక్షణ కోసం నిరంతరం తమ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది అన్నారు. మనం పీల్చే గాలి, తాగేనీరు, తినే ఆహారం, మనం జీవిస్తున్న ఈ భూగోళం, సమస్త జీవరాశి ఆరోగ్యంగా ఉండాలంటే మానవాళి కృషి చాలా అవసరం అన్నారు. ఏ జీవి అంతరించినా మానవాళికి మనుగడే నష్టం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శిల్ప, లెక్చరర్ డాక్టర్ శ్రీదేవి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి రాజేష్ కుమార్, రామకృష్ణ, గ్రీన్ వాలంటీర్ జె రాజేశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక పత్రికలకు వెరిఫికేషన్ వేధింపులు నిలిపి వేయాలి

**- స్థానిక పత్రికలకు వెరిఫికేషన్ వేధింపులు నిలిపివేయాలి**

**- పిజిఆర్ఎస్‌లో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఫిర్యాదు**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సర్క్యులేషన్ 5 వేలు దాటిన స్థానిక పత్రికలను సర్క్యులేషన్ వెరిఫికేషన్ (పరిశీలన) చేస్తామంటూ సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారుల వేధింపులను నిలుపుదల చేయాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసి యేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ళ విద్యాధరిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గతసారి, అంతకుముందు వెరిఫికే షన్ చేశారని మళ్లీ వెరిఫికేషన్ అవసరం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ఎలాంటి వెరిఫికేషన్ లేకుండానే ప్రెస్ అక్రిడిటేషన్లు జారీ చేస్తున్నారని జాయింట్ కలెక్టర్‌కి తెలిపారు. వెరిఫికేషన్ అనివార్యం అనుకుంటే అన్ని కేటగిరీల పత్రికలకు చేయాలి తప్ప కేవలం స్థానిక పత్రికలను టార్గెట్ చేయటం సబువు కాదన్నారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీకి సమా చార శాఖ అధికారులు తప్పుడు సమాచారం ఇస్తూ సమగ్రంగా చర్చించకుండా ఇలాంటి నిర్ణయాలు తగవన్నారు. తొలి సమావే శంలో పలు స్థానిక దినపత్రికలకు కొన్ని రెన్యువల్ అక్రిడేషన్లు కూడా నిలుపుదల చేశారన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పం దిస్తూ కలెక్టర్ దృష్టిలో ఉంచుతామని సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. రాష్ట్ర బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి రూ.200 కోట్లు కేటాయించాలి. ఈనెల 11 నుండి జరగబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జర్నలిస్టుల సమస్యలపై చర్చించాలని వారి సంక్షేమానికి రూ.200 కోట్లు నిధులు కేటాయించాలని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మరో వినతి పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపే నిమిత్తం ప్రజా వ్యాధుల పరిష్కార వేదికలో అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ వరకు జర్నలిస్టులకు 4 సెంట్ల చొప్పున ఉచితంగా ఇళ్ల స్థలాలు, ఇతర రాష్ట్రలలో మాదిరిగా 10వేల పింఛన్ సదుపాయం, నాన్ ఎం ప్యానల్ పత్రికలకు, 10వేల లోపు సర్క్యులేషన్ కలిగిన ఎంప్యానల్డ్ దినపత్రికలకు ప్రెస్ అక్రిడేషన్ల పెంపు, జర్నలిస్టులపై దాడుల నివారణకు అటాక్స్ కమిటీలు ఏర్పాటు, ప్రమాద బీమా రూ 10 లక్షల పెంచి అమలు తదితర సమస్యలను వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వానికి పంపుతామని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టు బాలభాను, అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్, ఆర్.అబ్బాస్, ఎం.శ్రీహరి, ఎన్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళల ఆయుర్వేద జాతీయ సదస్సు వాప్‌కాన్ – 2026








**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశ్వ ఆయుర్వేద పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన మహిళల ఆయుర్వేద జాతీయ సదస్సు – వాప్‌కాన్ 2026 ఘనంగా జరిగింది. ఈ రెండు రోజుల సదస్సులో దేశవ్యాప్తంగా సుమారు 1000 మంది ఆయుర్వేద వైద్యులు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు అతిథులుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.పి.రాజశేఖర్ NCISM చైర్‌పర్సన్ డాక్టర్ మణీషా కోథేకర్ ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్ పీవీఎన్ మాధవ్ జీ – బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు (ఏపీ), విశ్వ ఆయుర్వేద పరిషత్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహేష్ వ్యాస్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రేమానంద రావు రాష్ట్ర అధ్యక్షులు మాధవరావు చౌదరి మరియు విశ్వ ఆయుర్వేద పరిషత్‌కు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని సదస్సును ఘనతపరిచారు. మహిళల ఆయుర్వేద వైద్యుల సాధికారత, ఆయుర్వేద అభివృద్ధి, విధానపరమైన చర్చలు, ఆరోగ్య రంగంలో మహిళల పాత్రను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించబడింది. సదస్సులో మహిళా ఆయుర్వేద వైద్యులు మరియు జీవ వైవిధ్య రంగంలో సేవలందించిన మహిళా సాధకులను సత్కరించారు. ఆయుర్వేద విద్య, పరిశోధన, ఆరోగ్య సేవల విస్తరణ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ విధానాలు, ఆయుష్మాన్ భారత్ పథకం, ఉపాధి మరియు స్టార్టప్ అవకాశాలపై కీలక చర్చలు జరిగాయి. సదస్సు భాగంగా నిర్వహించిన ఆయుర్వేద ఎక్స్‌పోలో 50కి పైగా వైద్య సంస్థలు తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించాయి. ఈ సదస్సును కన్వీనర్ డాక్టర్ సాహితి నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించగా, వాప్‌కాన్–2026 మహిళల ఆయుర్వేద వైద్యులకు ఒక బలమైన వేదికగా నిలిచి, ఆయుర్వేద భవిష్యత్ దిశను నిర్దేశించడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

# రూ.5 కోట్లతో ప్లాస్మా టెక్నాలజీ డంపింగ్ యార్డ్ ప్రాసెసింగ్ ప్లాంట్



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నల్ల వంతెన సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ చెత్తా చెదారాలను ప్రాసెసింగ్ చేపట్టే ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలలో భాగంగా స్థానిక డంప్ యార్డ్ నందు నిర్మిస్తున్న ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత చెత్త నిర్వహణలో ఆధునిక, పర్యావరణసహిత పరిష్కారం అందుబాటులోకి వస్తుందన్నారు. తద్వారా పట్టణ శుభ్రత, కాలుష్య నియంత్రణ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్లాస్మా టెక్నాలజీ ఆధారిత సాలిడ్ వేస్ట్ డిస్పోజల్ ప్లాంట్ రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మితమవుతుందని రోజు వారిగా పది టన్నుల చెత్తను డిస్పోజల్ చేస్తుందని తెలిపారు. స్థానిక పట్టణ పరిసర ప్రాంతాలలోని గ్రామ పంచాయతీల చెత్తా చెదారాలను స్థానికంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంటుకు తరలించేందుకు వీలుగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ప్లాస్మా టెక్నాలజీ ఆధారిత చెత్త డిస్పోజల్ ప్లాంట్ నిర్మాణం ద్వారా పట్టణ సాలిడ్ వేస్ట్‌ను పర్యావరణహితంగా శుద్ధి చేసి, హానికర వ్యర్థాలను తగ్గించడంలో కీల కంగా మారనుందన్నారు. ప్లాస్మా టెక్నాలజీ ప్రక్రియ ద్వారా చెత్తను అధిక ఉష్ణోగ్రతల ప్లాస్మా ఆర్క్ ద్వారా విచ్ఛిన్నం చేయడం జరుగుతుందన్నారు. ఈ విధానం ద్వారా వచ్చిన చెత్తను వచ్చినట్లుగా సాలిడ్ వేస్ట్‌గా మార్చడంతో డంపింగ్ యార్డ్ స్థల అవసరాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. ప్లాస్మా టెక్నాలజీ సాలిడ్ వేస్ట్ ప్లాంట్ సాలిడ్ వ్యర్థాలను అధిక ఉష్ణోగ్రత వద్ద విచ్ఛిన్నం చేసే అధునాతన వ్యవస్థ అన్నారు. మున్సిపల్ సాలిడ్ వేస్ట్, పరిశ్రమ వ్యర్థాలను ప్రాసెస్ చేయనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కొత్త మాధవి, మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతపై కేంద్రం కట్టుదిట్టు చర్యలు : మాలకొండయ్య



**కరప, (రాజధాని వార్తలు):** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రతా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, ఏ ఒక్కరూ ఆకలితో ఉండకుండా నిత్యా వసర వస్తువులు అందిస్తున్నదని పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్, బీజేపీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ అధ్యక్షులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య అన్నారు. సోమవారం కరప మండలం వేళంగిలో మండల స్థాయి స్టాక్ పాయింట్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు, రికార్డుల ప్రకారం సరుకులు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించారు. ఎమ్మెస్ పాయింట్ ఇన్‌చార్జి సౌందర్య స్టాక్ వివరాలను ఆయనకు వివరించారు. మండల స్థాయి స్టాక్ పాయింట్ల ఇన్‌చార్జిలు, రేషన్ డీలర్లు బాధ్యతతో పనిచేయాలని సూచించిన మాలకొండయ్య, ఈ పనిని విధిగా కాకుండా సేవాభావంతో నిర్వహించి ప్రజలకు నిత్యావసర వస్తువులు అందజేయాలని అన్నారు. రేషన్ షాపుల్లో తూకం తక్కువగా ఇస్తే డీలర్లపై కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో, ఎమ్మెస్ పాయింట్ నుంచే ఖచ్చితమైన తూకాలతో సరుకులు సరఫరా చేయాలని ఆదేశించారు. కరప, కాజులూరు, తాళ్లరేవు, పెదపూడి మండలాలకు ఈ ఎమ్మెస్ పాయింట్ నుంచే బియ్యం, పంచదార తది తర నిత్యావసర వస్తువులు సరఫరా అవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కాంట్రాక్టర్ రెండు ట్రాక్టర్లతోనే సరఫరా చేస్తున్నారని, మూడో ట్రాక్టర్‌ను కూడా వెంటనే అందుబాటులోకి తేవాలని సూచించారు. లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదలకు సరఫరా చేసే బియ్యం కొనుగోలు చేసినా, విక్రయించినా సంబంధిత రేషన్ కార్డులు రద్దు చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉందన్నారు. పోషకాహారంతో కూడిన ఫోర్టిఫైడ్ కర్నెల్స్ ఉండే బియ్యం గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఎక్కడైనా తూకాల్లో తేడాలు ఉన్నా, స్టాక్ మళ్లింపు జరిగినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం కరపలోని రేషన్ డీలర్లతో సమా వేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తూకం తక్కువగా ఉన్న స్టాక్‌ను స్వీకరించవద్దని, వెంటనే ఎమ్మెస్ పాయింట్ ఇన్‌చార్జిలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# బాలయ్య, వంశీతో మూవీ.. పవన్ డైరెక్టర్ ప్లాన్ ఏంటి?



టాలీవుడ్‌లో ఇంట్రెస్టింగ్ కాంబినేషన్లకు ఎప్పుడూ స్పెషల్ క్రేజ్ ఉంటుందని చెప్పాలి. అలాంటి మరొక కాంబో ఇప్పుడు ఫిక్స్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. నటసింహం నందమూరి బాలకృష్ణ, ప్రముఖ నిర్మాత నాగవంశీ, దర్శకుడు హరీష్ శంకర్ కాంబోలో మూవీ దాదాపు ఖరారైనట్లు వార్తలు వస్తున్నాయి. మరికొద్ది రోజుల్లో అధికారిక ప్రకటన కూడా రానుందని వినికిడి అయితే చాలా కాలంగా బాలయ్యతో సినిమా చేయాలన్న ప్రయత్నంలో ఉన్న హరీష్ శంకర్‌కు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ దొరికిందన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి మాస్ ఎంటర్టైన్మెంట్ సినిమాలు తీయడంలో హరీష్ శంకర్ టాలెంట్ తెలిసిందే. గబ్బర్ సింగ్, మిరపకాయ్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి సినిమాలతో తన మార్క్ చూపించారు. ముఖ్యంగా స్టార్ హీరోలను మాస్ ఆడియన్స్‌కు మరింత దగ్గర చేయడం ఆయన స్పెషాలిటీ. ఇప్పుడు బాలయ్య బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయే పవర్ ఫుల్ స్టోరీ రెడీ చేశాడని సమాచారం. నాగవంశీ నిర్మాణంలో భారీ బడ్జెట్ తో ఆ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందట. అయితే హరీష్ శంకర్ ప్రస్తుతం ఫామ్ లో లేరనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఇటీవల రవితేజతో చేసిన మిస్టర్ బచ్చన్ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశ కలిగించింది. డిజాస్టర్‌గా నిలిచిన ఆ సినిమా తర్వాత హరీష్ కెరీర్‌పై ప్రశ్నలు తలెత్తాయి. సాధారణంగా ఇలాంటి సమయంలో హీరోలు దర్శకుల సెలెక్షన్ విషయంలో జాగ్రత్త పడుతుంటారు. ఫ్లాప్ ట్రాక్ లో ఉన్న దర్శకులకు సినిమా చేసే ఛాన్స్ ఇవ్వడంలో కొంత వరకు ఆలోచిస్తారు. కానీ బాలయ్య మాత్రం వేరు. కథ నచ్చితే దర్శకుడి గత రిజల్ట్స్‌ను పెద్దగా పట్టించుకోరని తెలిసిందే. టాలెంట్‌ను నమ్మి అవకాశాలు ఇవ్వడం బాలయ్య స్టైల్. ఆ కారణంతోనే ఇప్పుడు హరీష్ శంకర్‌కు ఛాన్స్ దక్కినట్లు తెలుస్తోంది.

మరో విషయమేమిటంటే ఇప్పుడు హరీష్ శంకర్.. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీతో బిజీగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో చేస్తున్న ఆ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మంచి హిట్‌గా నిలిస్తే హరీష్‌కు మళ్లీ మాస్ డైరెక్టర్‌గా స్ట్రాంగ్ రీఎంట్రీ దక్కే అవకాశం ఉంది. అప్పుడు బాలయ్య ప్రాజెక్ట్‌కూ మరింత బూస్ట్ వచ్చే ఛాన్స్ ఉంది. మార్కెట్, బిజినెస్ పరంగా కూడా హైప్ పెరుగుతుందనే చెప్పాలి. ఏదేమైనా బాలయ్య- హరీష్ శంకర్ కాంబో నిజమైతే మాస్ ప్రేక్షకులకు పండగే. పవర్ ఫుల్ డైలాగులు, యాక్షన్ ఎలిమెంట్స్, ఎమోషన్స్‌తో పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ రూపొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం అభిమానులు ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

# ఎవడు రియల్ ఫ్రెండ్ అన్నది అప్పుడు తెలిసిందట!



ఎక్కడికి వెళ్లినా ఈ సమాజం రెండు భాషలనే అర్థం చేసుకుంటుంది..వాటికే గౌరవమిస్తుంది అవే సక్సెస్ అండ్ మనీ అంటున్నారు యాక్షన్ కింగ్ అర్జున్. మా పల్లెలో గోపాలుడు, మన్నెంలో మొనగాడు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన అర్జున్ తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఎన్నో సూపర్ హిట్, బ్లాక్ బస్టర్ మూవీస్‌లలో నటించాడు. హీరోగా తనదైన ప్రత్యేకతని చాటుకున్నాడు. అయితే ఒక దశలో చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నారట. శంకర్ జెంటిల్ మెన్‌కి ముందు కెరీర్ పరంగా చాలా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొన్నారట. జెంటిల్‌మెన్‌కి ముందు అంతా నా పని అయిపోయిందన్నారు. అప్పుడు నా చేతిలో ఏ సినిమా లేదు. ఏ ఒక్క ఫ్రెండ్ కూడా ఆ సమయంలో లేదు. అంతా వెళ్లిపోయారు. ఎవడు రియల్ ఫ్రెండ్ అన్నది అప్పుడు తెలిసింది. నాతో మాట్లాడానికి కూడా ఎవరూ ఇష్టపడేవారు కాదు. కనీసం ట్రై కూడా చేయలేదు. ఇకపెద్ద పెద్ద ప్రొడక్షన్ కంపెనీలు కూడా ఆ సమయంలో నా ఫోన్ ఎత్తడమే మానేశారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఉన్నపలంగా నేను ఒంటరి అయిపోయాను. ఇలాంటి పరిస్థిలో నేను ఏం చేయగలను అని ఆలోచించడం మొదలు పెట్టాను. సినిమా కాకుండా నాకు ఇంకా ఏమీ తెలుసు?..డ్రైవింగ్ తెలుసు..డ్రైవర్ అవ్వొచ్చా? అనుకున్నాను. ఫైట్స్ కంపోజింగ్ నాకు తెలుసుకదా ఫైట్ మాస్టర్ అయిపోతానా? ఏంటీ అనుకున్నాను. ఆ సమయంలో సర్వైవల్ కోసం ఏదైనా ఒకటి చెయ్యాలి కదా అనిపించింది. ఇలా ఆలోచిస్తున్న సమయంలో ఎందుకు నేను డైరెక్షన్ చేయకూడదు అనుకున్నాను. అంతకు ముందు చాలా సినిమాలు చేస్తున్న సమయంలో కొంత మంది దర్శకులు అర్జున్ ఈ సీన్ కొంచెం నువ్వే తీసెయ్ అని చెప్పి వెళ్లిపోయేవాళ్లు. అలా వాళ్లు వదిలేసిన సీన్‌లు నేను పూర్తి చేసేవాడిని. అలా చేసిన సీన్‌లకు చాలా వరకు అప్రిషియేషన్ కూడా వచ్చింది. నేను టెక్నికల్ ఓరియెంటెడ్ పర్సన్‌ని. ఏ డైరెక్టర్ ఏం తీస్తున్నాడు?.. ఎలాంటి లెన్స్ వాడుతున్నాడు అన్నది ప్రత్యేకంగా గమనించేవాడిని. ఆ అనుభవంతో నేనే ఎందుకు సినిమా డైరెక్ట్ చేయకూడదని సేవగన్ సినిమా చేశాను. నేను ప్రొడ్యూస్ చేశాను కూడా. దీని కోసం నా ప్రాపర్టీని అమ్మేశా. షూటింగ్, ప్రోస్ట్ ప్రొడక్షన్ అంతా పూర్తయింది. నేను ఎకనామికల్‌గా జీరోకి వచ్చేశాను. అయితే ఈ మూవీని కొనడానికి ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు రాలేదు. సినిమా కొనడానికి ఒక్క డిస్ట్రిబ్యూటర్ కూడా రావడం లేదేంటా అని ప్రత్యేకంగా ప్రివ్యూ వేయాలని నిర్ణయించుకుని ప్రివ్యూ వేశాను. అందులో కొంత మంది ఫస్ట్ హాఫ్ చూసి వెళ్లిపోయారు. సెకండ్ హాఫ్ చూడటానికి పది నుంచి పన్నెండు మంది మాత్రమే ఉన్నారు. సినిమా చూస్తూ డైరెక్టర్‌గా తీసింది నేనేనా అని ఆశ్చర్యపోతున్నా కానీ నిర్మాతగా మాత్రం చాలా కంగారుగా ఉంది. సినిమా చూసిన పన్నెండు మంది సెకండ్ హాఫ్ ఎక్స్ట్రార్డినరీగా ఉందని బయట చెప్పేశారు. నెక్స్ట్ డే ఇద్దరు ఓ బ్యాగు పట్టుకుని వచ్చారు. సర్ పలానా ఏరియా ఇస్తారా? అని అడిగారు..వెంటనే ఇస్తాను రావయ్యా అని ఫైనల్ చేసుకున్నాను. సినిమా రిలీజ్ చేశాను. పెద్ద హిట్ అయింది.. మళ్లీ నాకు మంచి టైమ్ మొదలైంది. ఆ తరువాత ఇదే ఊపుతో ప్రతాప్ అని మరో సినిమా చేశాను. అది కూడా పెద్ది హిట్ అయింది. ఆ తరువాతే జెంటిల్‌మెన్ వచ్చింది. ఆ టైమ్‌లో జెంటిల్‌మెన్ చేయనని చెప్పాను అంటూ అర్జున్ ఆనాటి తన పరిస్థితుల్ని, అప్పుడు తనని ఇండస్ట్రీ వర్గాలు దూరం పెట్టిన క్రమాన్ని బయటపెట్టారు.

# లెజెండరీ బయోపిక్‌లో సాయి పల్లవి!



అమరణ్, తండేల్ చిత్రాల తరువాత క్రేజీ హీరోయిన్ సాయి పల్లవి సెలెక్షన్ చాలా హైలోకి వెళ్లిపోతోంది. వరుసగా రెండు బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకున్న సాయి పల్లవి ఇప్పుడు అంతకుమించిన స్థాయి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది. బాలీవుడ్ డైరెక్టర్ నితేష్ తివారి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న రామయణలో సాయి పల్లవి సీతగా నటిస్తున్న విషయం తెలిసిందే. యావత్ భారతం అమూల్యంగా భావించే రామాయణ ఇతిహాసం నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా రెండు భాగాలుగా రానుంది. ఫస్ట్ పార్ట్ షూటింగ్ పూర్తి చేసుకుని ఈ ఏడాది దీపావళికి భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. వచ్చే ఏడాది దీపావళికి రెండవ భాగం ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు ఆమీర్‌ఖాన్ తనయుడు జునైద్ ఖాన్‌తో కలిసి ఏక్ దిన్‌లో నటిస్తోంది. ఇది మే 1న రిలీజ్ కాబోతోంది. ధనుష్ 55వ ప్రాజెక్ట్‌ని రీసెంట్‌గా ఓకే చేసిన సాయి పల్లవి తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. లెజెండరీ సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్.సుబ్బలక్ష్మి బయోపిక్‌లో నటించబోతోంది. భారతీయ శాస్త్రీయ సంగీతానికి వన్నె తెచ్చిన కర్ణాటక సంగత విద్వాంసురాలు ఎం.ఎస్.సుబ్బలక్ష్మి. భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని పొందిన మొట్టమొదటి సంగీత కారణిగా ఆమె ప్రత్యేకత చాటుకున్నారు. ఆసియా నోబెల్‌గా భావించే రామన్ మెగసేసే పురస్కారాన్ని సైతం సొంతం చేసుకున్నారు. రచయిత, జర్నలిస్ట్, స్వాంతంత్ర్య సమరయోధుడు త్యాగరాజన్ సదాశివంను ప్రేమ వివాహం చేసుకున్నారు. పదేళ్ల ప్రాయంలోనే సంగీతంపై ఆసక్తి పెంచుకున్న సుబ్బలక్ష్మి చదువుని పక్కన పెట్టి సంగీత ప్రపంచానికే పరిమితమయ్యారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ని ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతోంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్‌ని మొదలు పెట్టేశారు. మూవీ ఆఫీస్‌ని అల్లు అర్జున్ ఆఫీస్ సమీపంలో తీసుకున్నారట. గౌతమ్ తిన్ననూరి దీనికి దర్శకుడు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వర్క్ ప్రస్తుతం హైదరాబాద్‌లో రాకెట్ స్పీడుతో జరుగుతున్నట్టుగా తెలిసింది. శాస్త్రీయ సంగీత నేపథ్యంతో గ్లోబల్ ఐకాన్‌గా ఎదిగిన ఎం.ఎస్.సుబ్బలక్ష్మి జీవిత కథ ఎందరికో ఆదర్శం. 2013లో ప్రముఖ కెమెరామెన్ రాజీవ్ మీనన్ ఈ బయోపిక్‌ని తెరపైకి తీసుకురావాలని ప్రయత్నాలు చేశాడు.

ఎం.ఎస్. సుబ్బలక్ష్మిగా విద్యాబాలన్‌ని తీసుకోవాలనుకున్నాడు. విద్యాబాలన్‌కు స్టోరీ కూడా వినిపించాడు. తను కూడా ఓకే చెప్పేసింది. కానీ అది ఎందుకో కార్యరూపం దాల్చలేదు. ఆ తరువాత నయనతార, రష్మిక మందన్న, త్రిషల పేర్లు కూడా వినిపించాయి. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై ఎం.ఎస్. సుబ్బలక్ష్మి బయోపిక్‌ని ప్లాన్ చేసిన మేకర్స్ ఫైనల్‌గా సాయి పల్లవిని ఎంపిక చేశారు. ఈ సినిమాలో ఎం.ఎస్. సుబ్బలక్ష్మీ జర్నీని చూపించబోతున్నారు. ఆమె ఎర్లీ లైఫ్, సదాశివంని పెళ్లి చేసుకున్న సందర్భం, గాయనిగా ఎదిగిన క్రమం, నటిగా చేసిన చిత్రాలు వంటి విషయాలు ఇందులో చూపించనున్నారని తెలిసింది.

# నా వల్లే ఆ మూవీ లేటైంది




టాలీవుడ్ హిట్ మిషన్ అనిల్ రావిపూడి వద్ద పలు సినిమాలకు అసోసియేట్‌గా, కో రైటర్‌గా వర్క్ చేసిన సాయి కృష్ణ ఇప్పుడు హీరోగా, డైరెక్టర్‌గా మారుతున్నారు. సాయి కృష్ణ దర్శకత్వంలో హై అనే సినిమా తెరకెక్కుతుంది. రీసెంట్‌గా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్‌ను రిలీజ్ చేయగా, ఆ ఈవెంట్‌కు అనిల్ రావిపూడి గెస్టుగా హాజరయ్యారు. డైరెక్టర్‌గా మారిన అనిల్ శిష్యుడు తన శిష్యుడి టీజర్ లాంచ్ ఈవెంట్‌కు రావడం గురించి అనిల్ మాట్లాడుతూ, అన్నీ ఈవెంట్లకు రావడం వేరు, ఈ ఈవెంట్‌కు రావడం వేరని చెప్పారు. సాయి తనకు బెస్ట్ ఫ్రెండ్ అని, తాను డైరెక్టర్‌గా మారడంతో పాటూ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా కావడంతో ఈ మూవీ సాయితో పాటూ తనకు కూడా స్పెషల్ అని, ఈ ఈవెంట్‌కు రావడం తన బాధ్యతగా చెప్పారు. సాయి ఈ సినిమా చేయడానికి రెండేళ్లు పట్టిందని అందరూ అంటున్నారు. దానికి కారణం తానేనని, ఎందుకంటే సాయి అతని సొంత సినిమా చేసుకోవడంతో పాటూ తన సినిమాకు తనతో కూడా కలిసి వర్క్ చేయాలనుకుంటానని, తన సినిమా అంటే సాయిని వదులుకోనని, సిట్టింగ్స్ నుంచి షూటింగ్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా ఉంటూ అన్నీ తానే చూసుకునేవాడని అనిల్ చెప్పారు. గ్యాప్‌లో హై మూవీని చేశాడు అవన్నీ చేస్తూ, గ్యాప్ దొరికినప్పుడు హై మూవీని పూర్తి చేశాడని, ఒక విధంగా చెప్పాలంటే ఈ మూవీ లేటవడానికి కారణం తానేనని, ఈ సినిమా కోసం సాయి చాలా కష్టపడ్డాడని, సాయి మంచి జడ్జిమెంట్ ఉన్న టెక్నీషియన్ అని, బయట తనకు తెలిసిన సాయి వేరని, హైలో చూస్తున్న సాయి వేరని, ఒక కొత్త జానర్ లో డిఫరెంట్ స్క్రీన్ ప్లేతో సాయి ఈ సినిమాను తెరకెక్కించారని, ఆ ప్రయత్నం ఆడియన్స్‌కు తప్పక నచ్చుతుందని అనిల్ అన్నారు. ఇక అదే ఈవెంట్‌లో అనిల్ గురించి సాయి మాట్లాడుతూ, తనకు అనిల్‌కు మధ్య కూడా గొడవలు జరుగుంటాయని, ఒక్కోసారి ఆ గొడవలు చాలా పెద్ద స్థాయిలో కూడా జరుగుతాయని, ఎఫ్2 టైమ్‌లో తాను, అనిల్ దాదాపు ఓ గంటసేపు రోడ్ మీద అరుచుకున్నామని, అందరూ ఉన్నా కానీ కనీసం ఎవరూ ఆపడానికి కూడా ట్రై చేయలేదని, ఆ గొడవ చూసి ఇక వీరిద్దరూ తర్వాత కలిసి వర్క్ చేయరనుకున్నారని, కానీ ఆ గొడవ తర్వాత ఇద్దరం కూల్ అయిపోతామని, తామిద్దరం పాజిటివ్‌గా ముందుకెళ్లాలనుకుంటామని, అందుకే వెంటనే కూల్ అవుతామని, సాయి కృష్ణ చెప్పారు.

# విద్యా రంగంలో మన్యం జిల్లా పనితీరు భేష్

## - రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలు






**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యా రంగంలో పార్వతీపురం మన్యం జిల్లా అద్భుతమైన పనితీ రును కనబరుస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు కొనియాడారు. జిల్లా విద్యాశాఖ సాధించిన ప్రగతిపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. గత మూడేళ్లుగా ఎస్.ఎస్.సీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు. రాష్ట్ర సచివాలయం నుండి సోమ వారం జి ఎస్ డి పి వృద్ధిరేటు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, ఆదా యార్జన శాఖలు, 10 సూత్రాల అమలు యాక్షన్ ప్లాన్, విద్యా, వైద్యం, ఏపీకి పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతి,రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగం, నీటి సంరక్షణ చర్యలు, తదితర అంశాలపై రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలన్నారు. పీ 4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమమని, బంగారు మిత్రల ద్వారా ఆయా పేద కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మన్యం జిల్లా గురించి ప్రస్తావిస్తూ నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా మారుమూల గిరిజన ప్రాంతాల్లో సైతం విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో జిల్లా యంత్రాంగం చూపిస్తున్న చొరవను సీఎం ప్రశంసించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను జిల్లా చక్కగా వినియోగించుకుంటోందని ఆయన పేర్కొన్నారు. విద్యా రంగంలో మన్యం జిల్లా సాధించిన ఫలితాలు గర్వకారణమని, ఆ జిల్లా అధికారుల, ఉపాధ్యాయుల నిరంతర కృషికి ఇది నిదర్శనమన్నారు. ఇదే ఒరవడిని కొనసాగించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సీఎం ఆకాంక్షించారు. అదేవిధంగా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో కూడా మన్యం జిల్లా 'ఏం' గ్రేడ్ సాధించి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారులు ముఖ్యమంత్రి గారి అభినందనల పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో విద్యా రంగంలో జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# ఇఎస్‌డిపి కార్యక్రమ ప్రారంభం పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం

## - ఉత్తర కోస్తా ఆంధ్రలో ఆలోచన నుండి నమూనా వరకు పర్యావరణ వ్యవస్థను పెంపొందించే దార్శనికత



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఈ రోజు ఉత్తర కోస్తా ఆంధ్ర వ్యాప్తంగా అధికారికంగా ప్రారంభమైంది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో ర్యాంప్ పథకం కింద ఎంఎస్‌ఎంఈ డిసి స్పాన్సర్ చేయబడిన ఈ కార్యక్రమం జె ఎన్ టి యు (గురజాడ) విజయనగరం ద్వారా అమలు చేయబడుతుంది. విజయనగరం, శ్రీకాకుళం మరియు విశాఖపట్నం జిల్లాల యువత కోసం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్దేశించారు. ఈ కార్యక్రమం ప్రారంభం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేసిన 28 కార్యక్రమాలలో 12 కార్యక్రమాలు ఈ రోజు వివిధ కళాశాలల్లో విజయవంతంగా ప్రారంభమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. మిగిలిన బ్యాచ్‌లు వచ్చే వారం నుండి దశలవారీగా ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. విద్యార్థుల ఒక కొత్త తరహా ఆలోచనలను వాస్తవికతవైపు తీసుకెళ్లటమే ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం, సైద్ధాంతిక అభ్యాసం నుండి ఆచరణాత్మక ఆవిష్కరణ వైపు దృష్టిని మళ్లించడమేనని మంత్రి చెప్పారు. "మా లక్ష్యం కేవలం నైపుణ్యాలను అందించడం మాత్రమే కాదని, ఒక ఆలోచనను నమూనాగా మార్చడానికి అవసరమైన సాధనాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడమే," అని మంత్రి పేర్కొన్నారు. ఉత్పత్తి, అభివృద్ధిలోని సంక్లిష్టతలలో విద్యార్థులకు తోడుగా ఉండి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పొందడంలో వారికి మార్గనిర్దేశం చేసేలా ఈ కార్యక్రమం రూపొందించబడిందని ఆయన తెలిపారు. స్థానిక స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించేందుకు గుర్తించిన ఈ శిక్షణా బ్యాచ్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన స్టార్టప్‌లను ప్రతిష్టాత్మకమైన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించనున్నామని మంత్రి తెలియజేశారు.. ఈ అనుసంధానం ద్వారా ఈ ప్రాంతానికి చెందిన స్థానిక ప్రతిభకు ప్రపంచ స్థాయి మార్గదర్శకత్వం మరియు విస్తరణ అవకాశాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో సాధికారత కల్పించడంలో భాగంగా విజయనగరం, శ్రీకాకుళం మరియు విశాఖపట్నం ప్రాంతాన్ని ఎం ఎస్ ఎం ఈ ఆవిష్కరణలకు కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు. ర్యాంప్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా, ఈ జిల్లాల విద్యార్థులు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా మారడానికి ప్రత్యక్ష మార్గాన్ని ప్రభుత్వం నిర్ధారిస్తోందని ఆ లక్ష్యాన్ని ఈ ప్రాంత యువత చేరుకోవాలన్న ఆకాంక్షను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వ్యక్తం చేశారు.

# చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే : మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలేనని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ లబ్ధి కోసం కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. సిబిఐ నివేదికలో కల్తీ జరగలేదంటూ సుప్రీంకోర్టుకి సమర్పించినా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంకా లడ్డులో కల్తీ జరిగిందంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు వెంకన్న ఆగ్రహానికి గురికాక తప్పదని బొత్స అన్నారు. పరిపాలనని పక్కనపెట్టి లడ్డు కల్తీ జరిగిందంటూ మరో కోణంలో ప్రజలను నమ్మించే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారన్నారు. లడ్డుకి వాడే నెయ్యిలో జంతువులు, పంది కొవ్వు కలిసిందంటూ ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు సరికొత్తగా డ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. హిందూ దేవాలయాలపై దాడులు అత్యధికంగా టిడిపి హయంలోనే జరిగాయన్నారు. గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట కారణంగా చాలా మంది చనిపోయారని అలాగే విజయవాడలో గల దేవాలయాల కూల్చి వేతలను ఆయన ప్రస్తావించారు. ఒక అబద్ధాన్ని పదేపదే ప్రజల్లోకి తీసుకువెళ్తే నిజమవుతుందని భ్రమలో చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా తప్పును ఒప్పుకుని, సిబిఐ నివేదికను స్వాగతించాలని హితవు పలికారు. తప్పు చేసే వారిని ఆ కలియుగ దైవం తప్పక శిక్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, జడ్పిటిసి గార తౌడు, సర్పంచులు బెల్లాన త్రినాధరావు, కె.పైడినాయుడు, మాజీ ఎంపీటీసీ గేదెల జగదీష్, గేదెల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరీ లేని సమాజమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ డా.యన్.ప్రభాకర్ రెడ్డి




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** వెట్టి చాకిరీ వ్యవస్థ ఒక సామాజిక దుష్ప్రభావమని, దానిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా.యన్. ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పార్వతీపురంలో వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం రాలీని ఆయన ప్రారంభించారు. వెట్టి చాకిరీ వ్యవస్థ (నిర్మూలన) చట్టం-1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది స్వర్ణోత్సవ వేడుకల ప్రాధాన్యతను వివరిస్తూ అధికారులు ప్రత్యేక పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎవరైనా వ్యక్తులను బలవంతంగా పనిలో ఉంచుకోవడం లేదా తక్కువ వేతనంతో వెట్టి చాకిరీ చేయించుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎక్కడైనా వెట్టి కార్మికులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే కార్మిక శాఖకు లేదా జిల్లా యంత్రాంగానికి తెలపాలని కోరారు. విముక్తి పొందిన కార్మికుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ మరియు పునరావాస పథకాలను అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎస్పీ మాధవ రెడ్డిలతో కలిసి అధికారులు రాలీని నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ రాలీలో వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి, సహాయ కార్మిక కమిషనర్ పి.సువర్ణ, మున్సిపల్ కమిషనర్ డా॥ పావని, కార్మిక శాఖ అధికారులు, ఎన్ జి ఓలు, సిబ్బంది మరియు వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు సభ్యత్వం ఉపాధ్యాయులకు ఒక వరం

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజపతినగరం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు రవికుమార్ బిజిబిఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుపుకొని స్థానిక హాస్పిటల్‌లో గల రోగులకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావాడ రాంబాబు సమక్షంలో రొట్టెల పంపిణీ కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమంలో రావాడ రాంబాబు మాట్లాడుతూ పి ఆర్ టి యు తరపున ఉపాధ్యాయులకు కావలసిన జీవోలు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు కృషితో తీసుకు రావడం జరిగిందని, పిఆర్టియు సభ్యత్వం ఉపాధ్యాయులకు ఒక వరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గొర్లె అప్పలనాయుడు, మండల



గౌరవ అధ్యక్షులు లెంక రామారావు, బి.లాలబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే చంద్రశేఖర రావు, మంత్రి అప్పలనాయుడు, ఐ అప్పారావు, నక్క తౌడు, మజ్జి తిరుపతిరావు, వాడ రామారావు, సి.హెచ్ కన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష తేదీ మార్పు : జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు

**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** మార్చ్ 20వ తేదీన జరగాల్సిన పదవ తరగతి ఇంగ్లీష్ పబ్లిక్ పరీక్ష తేదీని ప్రభుత్వం మార్పు చేసినట్టు జిల్లా విద్యాశాఖధికారి పి. బ్రహ్మజీరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాద్యాయులు, ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాశాఖాధికారులు మారిన ఇంగ్లీష్ పరీక్ష తేదీని గమనించాలని కోరారు.

ప్రస్తుత పరీక్షల షెడ్యూల్ ప్రకారం మార్చ్ 20వ తేదీన నిర్వహించాల్సిన తృతీయ భాష- ఇంగ్లీష్ పరీక్ష జరగాల్సిన రోజున ప్రభుత్వం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగ ప్రకటించిన నేపథ్యంలో ఇంగ్లీష్ పరీక్షను ప్రభుత్వం మార్చ్ 21వ తేదికి మార్చిందని, మిగతా అన్ని పరీక్షలు ముందుగా ప్రకటించిన పరీక్షల టైమ్ టేబుల్ ప్రకారమే యథావిధిగా నిర్వహించబడతాయని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# సివి రామన్ ఒలంపియాడ్‌లో సత్తా చాటిన విద్యార్థులు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు సివి రామన్ ఒలంపియాడ్‌లో సత్తా చాటారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీలలో గీతాంజలి హై స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతున్న ఐ.శ్రావ్య జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు, రెండో తరగతి చదువుతున్న కే దినేష్, జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు కైవసం చేసుకున్నారు. హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగిన తాజాగా జరిగిన సమావేశంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డులు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఇద్దరినీ ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక సేవలు స్ఫూర్తిదాయకం

## - ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు జన విజ్ఞాన వేదిక సేవలు స్ఫూర్తిదాయకమని గూడూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా పేర్కొన్నారు. సోమవారం గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టమోటో మర్చంట్ సెల్వం దాతృత్వంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా చేతుల మీదుగా భోజ నాలు పంపిణీ చేయడమైనది. డాక్టర్ షరీనా మాట్లాడుతూ జె.వి.వి సంస్థ క్రమం తప్పకుండా 13 సంవత్సరాల నుండి మా ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తున్నారని వారి సేవలు స్ఫూర్తిదాయకమని జే.వి.వి. వారందరికీ మా ఆసుపత్రికి సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. అనంతరం దాత సెల్వంను అభినందించారు. జే.వి.వి. వారు మంచి సమాజం కోసం ప్రయత్నిస్తారని వారి ఆశయాలను అందరూ పుణికి పుచ్చుకొని నడిస్తే మూఢనమ్మకాలను పోగొట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి. అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, రామ మోహన్, ప్రభాకర్, సుమన్ రెడ్డి, సుబ్బారావు, రజనీకాంత్, ఆనంద్, శ్రీనివాసాచారి, వెంకట్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అరాచక శక్తులను ఏరివేయండి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**- గుమ్మళ్ళదిబ్బలో బాధిత కుటుంబానికి పరామర్శ - ఆడపిల్లలపై అన్యాయం జరిగితే ఉపేక్షించే ప్రసక్తే లేదు - గుమ్మళ్ళదిబ్బలో నైట్ పెట్రోలింగ్ పెంచండి - హై స్కూల్ వద్ద తక్షణమే సీసీ కెమెరాలను ఏర్పాటు**








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మళ్ళ దిబ్బలో మైనర్ బాలిక మృతి చెందడం దురదృష్టకరమన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. గుమ్మళ్ళదిబ్బ జెఎస్ఆర్ కాలనీలోని మృతురాలి కుటుంబాన్ని కలిసి ఆమె పరామర్శించారు. మైనర్ బాలిక మరణానికి కారకులైన అరాచక శక్తులను ఏరి వేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పోలీసులను ఆదేశించారు. మైనర్ బాలిక మృతికి కారణమైన నిందితులను ఇప్పటికే అరెస్టు చేశామని, వారికి చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని సూచించారు. బాధిత కుటుంబానికి ఇప్పటికే పోలీసు రక్షణ కల్పించామని, ప్రభుత్వం తరపున మరియు వ్యక్తిగతంగా తాను బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భరోసా ఇచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద తక్షణమే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఆడపిల్లల భద్రత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. పరామర్శ అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లలతో మాట్లాడి భద్రతపై అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు లేదా ఆపదలో ఉన్నప్పుడు వెంటనే 112 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఆడపిల్లలకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి యాకసిరి వెంకటరమణమ్మ, బెజవాడ వంశీకృష్ణారెడ్డి మరియు మండల మైనారిటీ నాయకులు జహంగీర్, జమీర్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా పే చర్చ విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి

**- బిజెపి రాష్ట్ర నాయకులు కందికట్ల రాజేశ్వరి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులలో పరీక్షల ఒత్తిడిని తొలగించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు చేపట్టిన 'పరీక్షా పే చర్చ' ఒక గొప్ప ఉద్యమంగా మారిందని బిజెపి రాష్ట్ర నాయకులు కందికట్ల రాజేశ్వరి అన్నారు. ఈ వారం 'పరీక్షా పే చర్చ' జరుగుతున్న నేపథ్యంలో, దేశ విద్యావ్యవస్థలో వచ్చిన గుణాత్మక మార్పులపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడిన ముఖ్యాంశాలు: జన ఆందోళనగా మారిన కార్యక్రమం: 2018లో ప్రధాని మోదీ గారి నాయకత్వంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం, నేడు ఒక శక్తివంతమైన 'జన ఆందోళన'గా రూపాంతరం చెందింది. విద్యార్థి కేంద్రిత విద్యా విధానం: ప్రతి బిడ్డ ప్రత్యేకం అని, వారు తమకంటూ ఒక ప్రత్యేక వేగంతో నేర్చుకుంటారని ప్రధాని గుర్తించారు. కేవలం మార్కులే ప్రాధాన్యం కాకుండా, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని ఈ కార్యక్రమం కేంద్ర బిందువుగా మార్చింది. భాగస్వామ్య బాధ్యత: విద్యార్థుల ఎదుగుదలలో కేవలం ఉపాధ్యాయులే కాకుండా, తల్లిదండ్రులు కూడా క్రియాశీలక భాగస్వాములు కావాలని, అందరి ఉమ్మడి బాధ్యతగా దీనిని ప్రధాని ముందుకు తీసుకు వెళ్లారు. ఒత్తిడి లేని పరీక్షలు: పరీక్షలు అంటే భయం కాదు, అదొక పండుగలా జరుపుకోవాలనే స్ఫూర్తిని మోదీ కోట్లాది మంది విద్యార్థుల్లో నింపారని రాజేశ్వరి కొనియాడారు. "భారతదేశ విద్యా ప్రయాణంలో ఇది ఒక నిశ్శబ్ద మరియు నిర్ణయాత్మక మార్పు. విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి మరియు వారి ఉజ్వల భవిష్యత్తుకు 'పరీక్షా పే చర్చ' ఒక గొప్ప వేదికగా నిలుస్తోంది" అని కందికట్ల రాజేశ్వరి పేర్కొన్నారు.

# నెల్లూరు టౌన్‌లోని ట్రాన్స్‌జెండర్స్‌తో సమావేశం నిర్వహించిన నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష ఐపిఎస్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గుంటూరు రేంజ్ ఐజి మరియు జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు, నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష, ఐపిఎస్ ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ట్రాన్స్‌జెండర్స్‌తో సమావేశం నిర్వహించారు. నెల్లూరు టౌన్‌లో నేరాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు. ప్రజలతో మమేకమై శాంతియుతంగా జీవించాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రవర్తనకు దూరంగా ఉండాలి. ఎవరితోనూ దౌర్జన్యంగా లేదా దురుసుగా ప్రవర్తించరాదు. బెగ్గింగ్, ఎక్స్టార్షన్, దొంగతనాలకు పూర్తిగా దూరంగా ఉండండి. వాటికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాము. నెల్లూరు టౌన్‌లో డ్రోన్‌లు మరియు సిసి కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. ఓపెన్ డ్రింకింగ్ చేయరాదని, గాంజా వంటి మాదక ద్రవ్యాల సేవనము లేదా అమ్మకం సహించేది లేదు. పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని, చట్ట పరిరక్షణలో భాగస్వాములుగా ఉండాలని కోరారు. ట్రాన్స్‌జెండర్స్ వారి



వివరాలు, నైపుణ్యాల ఆధారంగా సాధ్యమైనంత వరకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశం నిర్వహించి మంచి మాటలు చెప్పిన ఏఎస్పీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ట్రాన్స్‌జెండర్స్. ఈ కార్యక్రమంలో నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష, ఐపిఎస్‌తో పాటు నెల్లూరు టౌన్ సిఐలు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ ఆదేశమే మార్గదర్శకం

**- నెల్లూరు 47వ డివిజన్‌లో సొంత ఖర్చుతో 'పవర్ స్ప్రే' యాక్షన్ మొదలుపెట్టిన పొట్లూరి రామకృష్ణ - దోమల నివారణకు 'పవర్'ఫుల్ అడుగు - సొంత నిధులతో పవర్ స్ప్రే మిషన్ అందజేసిన కార్పొరేటర్ - ప్రజా ఆరోగ్యమే పరమావధి: 47వ డివిజన్‌లో దోమల నిర్మూలనకు కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ ప్రత్యేక చొరవ - దోమల బెడదకు చెక్.. రంగంలోకి దిగిన కొత్త మిషన్.. కార్పొరేటర్ రామకృష్ణ ఉదారత**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నగరంలో పారిశుద్ధ్య పనులు వేగవంతం అయ్యాయి. ఇందులో భాగంగా నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌లో పెరుగుతున్న దోమల తీవ్రతను అరికట్టేందుకు స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ వినూత్నంగా స్పందించారు. కేవలం మున్సిపల్ యంత్రాంగంపైనే ఆధారపడకుండా, ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించాలనే సంకల్పంతో కార్పొరేటర్ తన సొంత నిధులతో 'పవర్ స్ప్రే మిషన్'ను కొనుగోలు చేశారు. ఈ అత్యాధునిక యంత్రాన్ని ఈరోజు మస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా పొట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ.. "డివిజన్ వ్యాప్తంగా దోమల బెడద ఎక్కువగా ఉందని మా దృష్టికి వచ్చింది. సాధారణ ఫాగింగ్ యంత్రాల కంటే ఈ పవర్ స్ప్రే మిషన్ ద్వారా మందును పిచికారీ చేయడం వల్ల దోమలు, వాటి లార్వాలు త్వరగా నశిస్తాయి. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలనే ఈ చిన్న ప్రయత్నం చేస్తున్నాం. సిబ్బంది దీనిని సమర్థవంతంగా వినియోగించి డివిజన్‌ను దోమల రహితంగా మార్చాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ రెహమాన్, శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు దువ్వూరు నరేంద్ర, ఓణ్యా జనరల్ సెక్రటరీ కొండూరు విజయ్, దీూజ ఏజాస్ మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును తనిఖీ చేసిన కమిషనర్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 19 గోమతి నగర్ ప్రాంతం డంరో షో రూమ్ వెనుక ప్రాంతంలో నూతనంగా వేసిన సి.సి రోడ్డును అధికారులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. రోడ్డు నిర్మాణంలో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు, రోడ్డు వెడల్పు, దూరం తదితర అంశాలను కమిషనర్ కొలతలు వేసి పరిశీలించారు. అభివృద్ధి పనుల నిర్మాణం నాణ్యతతో జరిగేలా సంబంధిత విభాగం అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఏ.ఈ ఫాజిల్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది




పాల్గొన్నారు.

# యుఫోరియా మూవీ మనసుకు హత్తుకునే సినిమా.. ప్రతి ఒక్కరు తప్పక చూడాల్సిన సినిమా : విశాఖపట్నం సిపి శంకబ్రత బాగ్చి




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభావంతమైన దర్శకుల జాబితాలో గుణశేఖర్ పేరు ఉంటుంది. మూడు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఆయన ఎన్నో సూపర్ హిట్ సినిమాలు తెరకెక్కించారు. ఒక్కడు, రుద్రమదేవి, రామాయణం వంటి చిత్రాలతో చరిత్రాత్మక, సామాజిక, యాక్షన్ జానర్లలో తన ప్రత్యేక ముద్ర వేశారు. అయితే, గత కొన్నేళ్లుగా గుణశేఖర్‌కి సరైన విజయం దక్కలేదు. శాకుంతలం ఫ్లాప్ తర్వాత సరికొత్త కాన్సెప్ట్ 'యుఫోరియా' మూవీని తెరకెక్కించారు. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఎలాంటి నష్టాలు చూడాల్సి వస్తుందో నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఈ మూవీని తెరకెక్కించారు. నగరంలోని కిన్నెరా సినిమా హాల్లో నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఆధ్వర్యంలో హోంగార్డ్ నుంచి సీని యర్ అధికారుల వరకు అందరూ తమ కుటుంబాలతో కలిసి 'యుఫోరియా' చిత్రాన్ని వీక్షించారు. మత్తు పదార్థాల ఉచ్చులో పడి యువత జీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారో ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారని యువతను ఆలోచింప జేసే ఇలాంటి సందేశాత్మక సినిమాలు సామాజిక మార్పుకు ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తప్పక చూడాల్సిన చిత్రమే అని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. చైత్ర (సారా అర్జున్) చదువులో టాపర్.. ఐఏఎస్ కావాలనే కోరికతో సివిల్స్ కి ప్రిపేర్ అవుతూ ఉంటుంది. ఆర్థికంగా బలంగా ఉన్న అమ్మాయి కూడా ఒకరోజు తన స్నేహితురాలు పిలుపుమేరకు ఓ పబ్‌కి వెళ్తుంది. అక్కడ చైత్రకు పరిచయమైన ఐదుగురు కుర్రాళ్లలో వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి) ఆమెపై కన్నేస్తాడు. డ్రగ్స్ మత్తులో ఉన్న వారందరూ చైత్రను నమ్మించి కారులో తీసుకెళ్తారు. ఈ క్రమంలోనే ఆమెపై దారుణంగా అత్యాచారానికి పాల్పడతారు. చైత్ర ఈ విషయాన్ని తన తల్లిదండ్రుల పోలీసులకు ఫిర్యాదు చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ కేసును కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఛేదించేందుకు రంగంలోకి దిగుతాడు. అయితే, చైత్రను అత్యాచారం చేసిన ఐదుగురు కుర్రాళ్ల బ్యాక్గ్రౌండ్ చాలా బలంగా ఉంటుంది.

వారిలో సంపన్న కుటుంబాలకు చెందిన వారితో పాటు రాజకీయ, వ్యాపారవేత్తల పిల్లలు ఉన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కమిషనర్ జయదేవ్ కేసును ఎలా ఛేదించారు..? ఈ కేసులో నేను కూడా నేరం చేశానని వింధ్య వేములపల్లి (భూమిక) ఎంట్రీ ఇస్తుంది.. ఇంతకీ ఈ నేరంతో ఆమెకు ఉన్న సంబంధం ఏంటి..? తనకు శిక్ష విధించాలని హైకోర్టును ఎందుకు కోరుతుంది..? ఈ కేసుని డీల్ చేస్తున్న సిటీ కమిషనర్ జయదేవ్‌కి వింధ్య చేసిన సాయం ఏంటి..? తప్పు చేసిన వారికి శిక్ష పడేలా వింధ్య ఎలాంటి సాహసం చేసింది..? తెలియాలంటే యుఫోరియా మూవీ చూడాల్సిందే.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# వెట్టి చాకిరి నిర్మూలన చట్టము, 1976



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారతదేశంలో వెట్టి చాకిరి వంటి అమానుషమైన ఆచారాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు రూపొందించిన వెట్టి చాకిరి నిర్మూలన చట్టము, 1976 అమల్లోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 09 తేదీన వెట్టిచాకిరి నిర్మూలన దినంగా పాటించబడింది. ఈ సందర్భంగా గౌరవనీయులైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమన్షు శుక్లా మరియు గౌరవనీయులైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల సంయుక్తంగా వెట్టి చాకిరి వ్యతిరేక ప్రకటన పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్, నెల్లూరు సి. హెచ్.విజయ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. వెట్టి చాకిరి నిర్మూలన చట్టము, 1976 యొక్క ప్రధాన లక్ష్యం ఎవరినీ బలవంతంగా, అప్పుల బాని సత్వంతో లేదా సామాజిక ఒత్తిడితో పని చేయించకుండా ప్రతి పౌరుని గౌరవం, స్వేచ్ఛ మరియు మానవ హక్కులను పరిరక్షించడం కాగా, ఈ చట్టం ద్వారా వెట్టి చాకిరి వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడం, వెట్టి చాకిరి కారణంగా ఉన్న అప్పులను చట్టబద్ధంగా రద్దు చేయడం, బాధితులకు తక్షణ స్వేచ్ఛ కల్పించడం, వెట్టి చాకిరి చేయించడం లేదా ప్రోత్సహించడం నేరమని ప్రకటించి దోషులకు కఠిన శిక్షలు విధించడం, అలాగే బాధితుల పునరావాసం, జీవనోపాధి మరియు సామాజిక పునఃస్థాపనకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం వంటి కీలక నిబంధనలు పొందుపరచబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ ఎలాంటి పరిస్థితుల్లోనూ వెట్టి చాకిరిని సహించరాదని, అలాంటి ఘటనలు ఎక్కడైనా గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తూ, వెట్టి చాకిరి లేని సమానత్వభరిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. వెట్టిచాకిరి సంబంధించిన సమాచారం ఇవ్వడానికి లేదా ఫిర్యాదు చేయడానికి జాతీయ అత్యవసర సహాయ సంఖ్య 112, అలాగే బాల కార్మికులు లేదా బాలలపై బలవంతపు పనుల విషయంలో చైల్డ్ లైన్ 1098 ను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# ప్రభుత్వ ఈ.ఎస్.ఐ హాస్పిటల్‌ను పరిశీలించిన ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సింధియా న్యూ కాలనీ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఈ.ఎస్.ఐ హాస్పిటల్‌ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు. హాస్పిటల్ పరిశుభ్రతను పరిశీలించి సందర్శకులను సమస్యలపై ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌నందు వ్యర్థాల విభజన విధానాన్ని పరిశీలించి, వివిధ వార్డులో చికిత్స పొందుతున్న రోగులను మరియు ఓపి పేషెంట్స్‌ను పరామర్శిని వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ అభివృద్ధి మరియు పనితీరుపై సమీక్షించారు. ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడిన ఖరీదైన వైద్యం చేయించుకోలేక దినదిన గండంగా బ్రతుకుతున్న పేదల ప్రభుత్వం ప్రవేశపెట్టిన 5 & 2 లక్షల ఖరీదు చేసే ఇంజక్షన్స్ సుమారు 96 పేషెంట్లకు 2.9 కోట్ల విలువగల ఇంజక్షన్లు ఉచితంగా ఈ కూటమి ప్రభుత్వంలో ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ సూపరిండెంట్ ఫణీంద్ర ఆర్.ఎం.వో శ్రీధర్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు టౌన్‌లో 30 పోలీస్ యాక్ట్ అమలు : ఏఎస్పీ దీక్ష



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నెల్లూరు టౌన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని టౌన్ ఏఎస్పీ దీక్ష తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న సమయంలో ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించా లంటే సబ్ డివిజన్ పోలీస్ అధికారి నుంచి ముందుగా తప్పని సరిగా అనుమతి పొందాలని సూచించారు. ఏ ప్రాంతంలోనైనా శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉన్నట్లయితే, సంబం ధిత సమావేశాలు లేదా కార్యక్రమాలను నిషేధించే అధికారం పోలీస్ అధికారులకు ఉంటుందని తెలిపారు. అనుమతి లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించినట్లయితే, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి, చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుత వాతావరణం కొనసాగేందుకు సహకరించాలని కోరారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి

**రామచంద్రపురం/కె.గంగవరం, (రాజధాని వార్తలు):** రామచంద్రపురం నియోజక వర్గంలో గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విశేషంగా కృషి చేస్తున్నారు. నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేయించి మౌలిక సదుపాయాలు కల్పనకు కీలక అడుగులు వేశారు. సోమవారం రూ.41.50 లక్షలతో నిర్మించనున్న పలు సిమెంట్ (సిసి) రోడ్లకు మంత్రి సుభాష్ శంకుస్థాపనలు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రామచంద్రపురం మండలంలోని ఏరుపల్లి గ్రామంలో సిమ్మెంట్ రోడ్డుకు రూ.13.50 లక్షలు, ఉట్రుమిల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డుకు రూ.12.50 లక్షల వ్యయంతో నిర్మించనున్నారు. అలాగే కె.గంగవరం మండలం దంగేరు గ్రామంలో రెండు సిసి రోడ్ల నిర్మాణాన్ని రూ. 15.50 లక్షలతో చేపట్టనున్నారు. మొత్తం రూ.41.50 లక్షలతో చేపట్టనున్న ఈ పనులు గ్రామ ప్రజలకు శాశ్వత రహదారి సదుపాయాలను అందించనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, నాణ్యమైన రహదారులు ప్రజల జీవన ప్రమాణాలను మార్చుతాయని అన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాస్, ఏఈ యేసురత్నం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రూరల్ మండల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శీను బాబు, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), కె గంగవరం మండల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, ఎంపీపీ నాగమణి, సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి, ఏరుపల్లి సర్పంచ్ వెంకన్న బాబు, ఏఎంసి డైరెక్టర్ భాస్కరరావు, ప్రచార కార్యదర్శి సిల్లి నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, మేడిశెట్టి పుణ్యమూర్తి, నాగేశ్వరరావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకుని రోడ్లు కూటమి ప్రభుత్వం నిర్మించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan